RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :247 బుధవారం , డిసెంబర్ 31, 2025, పేజీలు -20 వెల :5/-



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు

## 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ



- కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?
- పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు -మిగతా2లో

## శ్రీశైలంలో ఏకాదశి దర్శనాలు

### పలుఉవరు ప్రముఖుల రాక చెంచు గిరిజనులకు ప్రత్యేక దర్శనాలు అమలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు -మిగతా2లో

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

- -అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు భారీగా తరలివచ్చిన ప్రముఖులు
- -సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తిరుమలతెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము-2లో

## తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు



- క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం

**2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగానిర్వహించడం లో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు.-2లో

## జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

### మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు.డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి -మిగతా2లో



## విజయవాడ రహదారిపై కన్నేయండి

### సంక్రాంతి ర ద్దీ లేకుండా ప్లాన్ చేయండి

### అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి 2లో

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

### మరో హిందువు దారుణ హత్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలు కొనసాగుతున్నాయి. వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు -మిగతా2లో



## తెలంగాణ అసెంబ్లీ బిఆర్‌ఎస్ లీడర్ల నియామకం

- డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని
- బిఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, -మిగతా2లో

## ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్

### ఓవైసీ జంక్షన్ కారిడార్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలి : కమిషనర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్?ఓవైసీ జంక్షన్ కారిడార్ ను ప్రారంభానికి సిద్ధ చేయాలనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దక్షిణ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్యలను తగ్గించేందుకు చేపట్టిన నల్గొండ 'ఎక్స్' రోడ్స్ సైదాబాద్ ఐఎస్ సదన్ ఓవైసీ జంక్షన్ సమగ్ర అభివృద్ధి కారిడార్ పనుల పురోగతిని జీహెచ్ఎంసీ కమిషనర్ -మిగతా2లో

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత



- కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం
- ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం 2లో

## బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి



### అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ మమతా బెనర్జీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, ఢిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు.-మిగతా2లో



## పుతిన్ అధికారిక నివాసంపై దాడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**రష్యా అధ్యక్షుడు పుతిన్ అధికారిక నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడింది. మాస్కో మరియు సెయింట్ పీటర్స్‌బర్గ్ మధ్య ఉన్న పుతిన్ నివాసంపై ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు 91 డ్రోన్‌లను ప్రయోగించినట్లు రష్యా విదేశాంగ 12లో

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

-మొదటి పేజీ **తరువాయి:** పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణేళిష్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## శ్రీశైలంలో ఏకాదశి దర్శనాలు

-మొదటి పేజీ **తరువాయి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయ పాలకమండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెంచు గిరిజనులకు ఉచితంగా స్పర్శ దర్శనం అందించే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించింది. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేక దర్శనంలో భాగంగా సుమారు 100 మంది చెంచు గిరిజనులు మల్లికార్జునస్వామిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా చెంచు గిరిజనులతో విడదీయరాని అనుబంధం ఉంది. శ్రీశైలం అరణ్య ప్రాంతంలో నివసించే చెంచులు ఆదికాలం నుంచి ఈ క్షేత్రానికి సంరక్షకులుగా, సేవకులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. వారి సంప్రదాయాలు, ఆచారాలకు గౌరవంగా ఆలయ పాలక మండలి ఈ నిర్ణయం తీసుకోవడం భక్తుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు మాట్లాడారు. చెంచు గిరిజనులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలలో ఒకరోజు వారికి ఉచితంగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఆలయ మొదటి పాలక మండలి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ క్రమంలో చెంచు గిరిజనులు ఈ అవకాశాన్ని దేవుడి వరంగా భావిస్తూ, దేవస్థానం పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇంతకాలంగా ఉన్న కోరిక నెరవేరిందని భావోద్వేగంగా స్పందించారు. శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయంలో చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శ దర్శనం ప్రారంభం కావడం ఒక చారిత్రక నిర్ణయంగా నిలిచింది. ఇది సంప్రదాయానికి, సమానత్వానికి, గిరిజన సంక్షేమానికి ప్రతీకగా నిలిచింది. భవిష్యత్తులో ఆలయ పాలక మండలి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

-మొదటి పేజీ **తరువాయి:** స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫజకేషన్ త్వరాలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. ఈ మేరకు సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

-మొదటి పేజీ **తరువాయి:** సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్ వైపు గురిపెట్టానని..అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై అల్లరిమూకలు దాడి చేసి హత్య చేశాయి. అది మరవకముందే ఇటీవల మరో హిందూ యువకుడిని రాజ్‌బరి జిల్లా పంగ్షా సర్కిల్‌లో గ్రామస్థులు కొట్టి చంపారు. తాజాగా మరో హత్య జరగడంతో ఆ దేశంలో హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్

-మొదటి పేజీ **తరువాయి:** ఈ కారిడార్‌ను ట్రాఫిక్ అడ్డంకులు లేని కారిడార్గా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 2,530 మీటర్ల పొడవు గల ప్రధాన్గ -లఓల్గవర్‌ను రూ.620 కోట్ల అంచనా వ్యయంతో విధానంలో నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు కమిషనర్‌కు వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా కమిషనర్, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఏప్రిల్ నాటికి కారిడార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ముఖ్యంగా సైదాబాద్ నుంచి ధోబీఘాట్ జంక్షన్ వరకు కీలక ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్‌కు అవసరమైన అనుమతులు తీసుకుని పనులు వేగంగా కొనసాగించాలని సూచించారు. కారిడార్ ప్రారంభానంతరం ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.క్షేత్ర పరిశీలనలో కమిషనర్ వెంట చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ బి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

-మొదటి పేజీ **తరువాయి:** తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా షికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళ లోపు ఉన్న వారు హాజరవుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్టాల్లో్ ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 ? పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 ? పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13? తగ్గిందని, కిడ్నాప్‌లు 10? , వేధింపులు కేసులు 9? తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23? రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు డిజిపి తెలిపారు.

# 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ

-మొదటి పేజీ **తరువాయి:** కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో చర్చించే అంశాలపై స్పష్టత వచ్చాక, చర్చించే అంశాలను బట్టి కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, గత ప్రభుత్వాల ప్రతిపాదనలు, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలపై కేసీఆర్ మాట్లాడతారని సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరి వల్ల రెండు జిల్లాల రైతులకు ఎలాంటి నష్టం జరగనుందో కేసీఆర్ ప్రస్తావిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇదే అంశంపై క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసి, ప్రజల్లోకి వెళ్తారని అంటున్నారు. రెండు అంశాలపై అసెంబ్లీ వేదికగా ఏం చెప్పాలి? ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్‌లో ఏర్పడే ప్రమాదాలు వంటి వాటిపై కేసీఆర్ సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతూ సన్నద్ధం అవుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. అయితే విపక్షనేతగా ఈ రెండేళ్ల కాలంలో అసెంబ్లీలో కెసిఆర్ ఎక్కడా కనిపించలేదు. కేవలం సంతకం పెట్టి వెళ్లిపోయారు. కనీసం ఇప్పుడైనా రాకుటే ఇక బిఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం కూడా కానరాదు.

# విజయవాడ రహదారిపై కన్నేయండి

-మొదటి పేజీ **తరువాయి:** ఈ మేరకుచేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ఎ÷-లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

-మొదటి పేజీ **తరువాయి:** డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఎ÷-లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

-మొదటి పేజీ **తరువాయి:** రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా  న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ  అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

-మొదటి పేజీ **తరువాయి:** బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం 'ఎస్ఐఆర్' పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు. సర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేయడం కుట్ర కాదా అని అన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చి.. అనారోగ్యాన్ని పారద్రోలి: గోండుగూడలో 'సత్యం స్వామీజీ' సేవా యజ్ఞం

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 30:**

అడవి బిడ్డల గూడెంలో చలి వణికిస్తోంది.. పేదరికం పట్టి పీడిస్తోంది.. ఇలాంటి తరుణంలో ఆ నిరుపేదలకు మేమున్నామంటూ అండగా నిలిచింది 'సత్యం ట్రెడిషనల్ మెడిసినల్ ట్రీట్మెంట్ యోగాశ్రమం'. నవాబ్‌పేట్ కేంద్రంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ ట్రస్ట్, మంగళవారం పాండ్వాపూర్ పరిధిలోని గోండుగూడ గిరిజనుల చెంతకు చేరి మానవత్వాన్ని చాటుకుంది.

**చలిని తరిమే వెచ్చని సాయం**

ప్రస్తుతం చలి తీవ్రత విపరీతంగా పెరగడంతో మారుమూల గ్రామాల్లోని పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన డాక్టర్ సత్యం స్వామీజీ, స్వయంగా గోండుగూడను సందర్శించి అక్కడి నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. స్వామీజీ చేతుల మీదుగా దుప్పటి అందుకున్న ఒక్కో నిరుపేద ముఖంలో కనిపించిన ఆనందం, ఆ సేవా కార్యక్రమ ఉద్దేశ్యాన్ని చాటిచెప్పింది.

**ముంగిటకే వైద్యం.. ఉచితంగా మందులు**

కేవలం దుప్పట్ల పంపిణీతోనే ఆగకుండా, ఆశ్రమం ఆధ్వర్యంలో ఒక చిన్నపాటి వైద్య శిబిరాన్ని తలపించేలా కార్యక్రమం సాగింది. గ్రామంలోని వృద్ధులను, రోగులను పరామర్శించిన స్వామీజీ, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేశారు. "వైద్యం అన్నది ధనికుడికే కాదు, కొండకోనల్లో నివసించే పేదవాడికి కూడా అందాలి" అనే సంకల్పంతో ఈ మందుల పంపిణీ చేపట్టినట్లు ఆయన తెలిపారు.



**కదిలివచ్చిన గ్రామస్తులు కొనియాడిన నేతలు**

ఈ సేవా కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ గారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సాయంతో పాటు, ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఆర్.ఎం.పి లక్ష్మణ్ మరియు ఆశ్రమ ట్రెజరర్ మేడి చంద్రశేఖర్ గారు ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: వార్డు మెంబర్ శ్రీనివాస్, యువజన నాయకులు శ్రీకాంత్, గణేష్, రాజశేఖర్ మరియు ఆశ్రమ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "లోకా సమస్తా సుఖినోభవంతు అనే నినాదంతో, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే మా ఆశ్రమం యొక్క ప్రధాన లక్ష్యం."

# న్యూ ఇయర్ వేడుకలపై రామగుండం పోలీసుల 'ఉక్కుపాదం': సీపీ అంబర్ కిషోర్ ఝూ కీలక ఆదేశాలు

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్డిసెంబర్30 : రామగుండం/మంచిర్యాల/పెద్దపల్లి:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూనే, వేడుకల పేరిట హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ స్పష్టం చేశారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త ఏడాదిలో నేరరహిత కమిషనరేట్ లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రకటించారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్:**

రాత్రి 10 గంటల నుంచే తనిఖీలు మద్యం సేవించి వాహనం నడిపేవారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

**డ్రైవింగ్ లైసెన్స్ రద్దు:**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కేవలం జరిమానా మాత్రమే కాకుండా, డ్రైవింగ్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేసేలా రవాణా శాఖకు సిఫారసు చేస్తారు.

**వాహనాల సీజ్:**

వాహనాలను తక్షణమే సీజ్ చేసి, బైండోవర్ చర్యలు తీసుకుంటారు.ట్రిపుల్ రైడింగ్ & రేసింగ్: అతి వేగంగా నడపడం, హెల్మెట్ లేకపోవడం మరియు సైలెన్సర్ల శబ్దం పెంచి నడిపేవారిపై ఆర్టీఏ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తారు.

**సమయపాలన తప్పనిసరి (అర్ధరాత్రి 12:30 వరకు)**

వేడుకలు జరుపుకునే వారు ఖచ్చితంగా పోలీసుల ముందస్తు అనుమతి పొందాలి.

**డెడ్ లైన్:**

అన్ని ఈవెంట్లు మరియు బహిరంగ వేడుకలు అర్ధరాత్రి 12:30 గంటల లోపు ముగించాల్సిందే.

**నో డీజే:** ఆర్కెస్ట్రా, డీజే మరియు బాణసంచా కాల్చడంపై పూర్తి నిషేధం విధించారు.

**అశ్లీలతకు తావులేదు:** సాంస్కృతిక కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలు లేదా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

**గంజాయి, డ్రగ్స్ పై 'జీరో టాలరెన్స్'**

యువతను పాడు చేస్తున్న గంజాయి మరియు డ్రగ్స్ విషయంలో రామగుండం పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించనున్నారు. ఏ చిన్న క్లబ్ లేదా ప్రైవేట్ వేడుకల్లో మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని సీపీ హెచ్చరించారు.

**మహిళల భద్రతకు అగ్రపీఠం**

వేడుకల నెపంతో మహిళలను వేధించడం, ఈవ్



టీజింగ్ వంటి ఘటనలను అరికట్టడానికి షీ టీమ్స్ (రాష్ట్రవ ఎముఎం) మరియు మఫ్టీ టీమ్స్ రంగంలోకి దిగుతున్నాయి. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంచడం జరుగుతుంది.

**తల్లిదండ్రులకు సీపీ విన్నపం**

"ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువత లేదా విదేశాలకు వెళ్లాలనుకునే వారు చట్టవిరుద్ధ పనులకు పాల్పడి పోలీసు రికార్డుల్లో నిందితులుగా చేరవద్దు. ఒక్కసారి కేసు నమోదైతే భవిష్యత్తు అంధకారమవుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలి." అంబర్ కిషోర్ ఝూ, పోలీస్ కమిషనర్.

**ముఖ్య గమనిక:** ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే లేదా నిబంధనల ఉల్లంఘనలు గమనిస్తే వెంటనే డైల్ 100 కి సమాచారం అందించాలని రామగుండం పోలీస్ శాఖ కోరింది.

# బోగస్ ఓట్లను తొలగించాలి

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం.**

**హుజురాబాద్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)**

యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో, జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి కి, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కి బోగస్ ఓట్లను తొలగించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూ... జమ్మికుంట మున్సిపాలిటీలోని వార్డులలో మున్సిపాలిటీకి సంబంధం లేని వ్యక్తులను కొందరు నాయకులు పనికట్టుకుని మరి ఆయా వార్డులలో ఇంటి నెంబర్లు వేసి దొంగ ఓట్లను అక్రమంగా నమోదు చేస్తున్నారన్నారు. అలాంటి అక్రమ ఓట్లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తక్షణమే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా ఉన్న ఓట్లను





వెంటనే తొలగించి,ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఈ దొంగ ఓట్ల (ఓట్ చోరీ) విషయంలో అధికారులు చర్యలు తీసుకొని, దొంగ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను శుద్ధి చేయాలని తెలిపారు. అదే విధంగా, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలంతా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డె



సంధ్యా నవీన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, ప్రశాంత్ సన్నీ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, వార్డు సభ్యులు తాళ్లపెల్లి అంజి, అజ్జు నాయకులు జావిద్, పాతకాల ప్రవీణ్, యేబుషి అజయ్, ఇటుకల గణేష్, సూర్యతేజ రెడ్డి, సాయి తేజ, భగవాన్, అస్సాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు చించడం పిరికిపంద రాజకీయాలకు నిదర్శనం

## బీఆర్ఎస్‌లో అలాంటి సంస్కృతి లేదని మనిక్ యాదవ్ వ్యాఖ్య

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక**

అమీన్పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఐలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు మనిక్ యాదవ్ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ ప్రాంతంలో ఫ్లెక్సీలు చించే ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే చాలు కొందరు కావాలని పనిగట్టుకుని వాటిని చించేస్తున్నారని విమర్శించారు. ఫ్లెక్సీలు చించే సంస్కృతి తమకు పార్టీ అధినేత కేసీఆర్, సీనియర్ నాయకుడు హరీష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పుడూ నేర్పించలేదని మనిక్ యాదవ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతులు, శాంతియుత రాజకీయాలనే అనుసరిస్తుందని అన్నారు. రాజకీయ విభేదాలుంటే



ప్రజల మధ్య చర్చించాలి గానీ, రాత్రుళ్లల్లో ఫ్లెక్సీలు చించడం సరికాదన్నారు. ఇలాంటి చిల్లర రాజకీయాలను వెంటనే మానుకోవాలని సూచిస్తూ, తమ సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. రాజకీయంగా ఎదగాలనుకునేవారు ప్రజాక్షేత్రంలోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా





నిరూపించుకోవాలని అన్నారు. ఫ్లెక్సీలు చించే చర్యలు కొనసాగితే తాము కూడా మౌనంగా ఉండబోమని హెచ్చరిస్తూ, పరిస్థితులు చేజారితే బాధ్యత పూర్తిగా అలాంటి చర్యలకు పాల్పడేవారిదేనని పేర్కొన్నారు. అమీన్పూర్‌లో శాంతియుత వాతావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని ఆయన అన్నారు.

# జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయ ఏర్పాటుపై కుట్రలు మానుకోవాలి: మాజీ ఉపసర్పంచ్ కృష్ణ



**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక**

తెల్లాపూర్‌లో జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంపై జరుగుతున్న విమర్శలు, కుట్రలను బీఆర్ఎస్ నేతలు మానుకోవాలని తెల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తెల్లాపూర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్ ప్రాంతంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. అయితే ప్రజల సౌకర్యాన్ని పక్కనబెట్టి కొందరు బీఆర్ఎస్ నేతలు రాజకీయ కుట్రలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. గత 40 ఏళ్లుగా పటాన్చెరు ప్రాంతంలోనే వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. నిరుపేదలు అధికంగా నివసించే తెల్లాపూర్, కొల్లూరు వంటి ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్‌లో ఏర్పాటు చేయడం సముచితమని తెలిపారు. దీనిని తప్పుపట్టడం సరికాదని స్పష్టం చేశారు. తెల్లాపూర్ నుంచి సర్కిల్ కార్యాలయాన్ని తిరిగి పటాన్చెరుకు తరలించాలనే యువజన డిమాండ్లు మానుకోవాలని సూచించారు. పటాన్చెరులో ఇప్పటికే అనేక ప్రభుత్వ కార్యాలయాలు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని, ఒక్కసారి కార్యాలయం తెల్లాపూర్‌కు మార్చగానే దీనిపై హడావిడి చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ తూర్పు శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**-ఆలయాలలో పోటెత్తిన భక్తజనం**





**గంభీరావుపేటతెలంగాణపత్రిక డిసెంబర్ 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులు రద్దీ కనబడింది ఏక్కడ చూసిన భక్తులు గోవింద గోవింద అంటూ నామస్మరణతో చేస్తూ భక్తి పరమేశములో మునిగిపోయారు మండలంలోని ఆలయాలను పూల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు వేకువ జామున నుండి పలు దేవాలయాలలో వైకుంఠ ద్వారాలు చేర్చుకోవడంతో భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వైకుంఠ ఉత్తర ద్వారాలను అర్చకులు తెరిచారు వేకువజామున మూడు గంటల నుండి భక్తుల సందడి మొదలై పలువురు భక్తులు పారాయణం చదువుతూ కనబడ్డారు పెద్ద ఎత్తున మంగళహారతులు స్వామివారికి అర్పించారు తీవ్రంగా ఉన్న చలిని కూడా లెక్క చేయకుండా చిన్న పెద్ద అని తేడా లేకుండా స్వామివారి దర్శించుకోవడానికి వందల సంఖ్యలో భక్తులు క్యూ కడుతూ కనబడ్డారు పలు ఆలయాలలో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక వసతులు కల్పించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# ముస్తఫానగర్ లో నేటి నుండి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

**-పూజారి అబ్దుల్ రహీం వారి సోదరుల ఆధ్వర్యంలో**





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో నేటి నుండి హజారత్ మీరా శేఖాద్రి హలై దర్గా ఉర్సు ఉత్సవాలు మొదలవుతాయని దర్గా పూజారి అబ్దుల్ రహీం తోపాటు వారి సోదరులు తెలియజేశారు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అమిద్ దర్గాను దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ 31 12 2025రోజున మధ్యాహ్నం 4 గంటలకు ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు పూజారి అబ్దుల్ రహీం వారి బ్రదర్స్ ఇంటి నుండి ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు 1 1 2026వ రోజున ఉర్సు ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ కామారెడ్డి నిజామబాద్ హైదరాబాద్ మెదక్ సిద్దిపేట సిరిసిల్ల. పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలలో పాల్గొంటారు అనంతరం దాతల సహకారంతో నిర్వాహకులు పూజారి అబ్దుల్ రహీం వారి సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు పూజారి అబ్దుల్ రహీం మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలలో భాగంగా తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి దేవుని కృప ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు

# వేంకటేశ్వర స్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం
-మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 డిసెంబర్

వేంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కోదండ రామాయలయంలో ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం స్వామివారి పల్లకి సేవలో భక్తులతో కలిసి పాల్గొని పల్లకి మొశారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు.ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర జలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం,వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు బంద. నరేందర్,కంచి మధుసూదన్,మెదక్ మార్కెట్ మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు ఆర్కె శ్రీనివాస్, వంజరి జయరాజ్ ,మాయమల్లేశం, నాయకులు లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి ,మోహన్ నాయక్,శ్రీను నాయక్ ,రంజిత్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని యువతి మృతి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ×జ=×ూాూ వద్ద, ూదీ× బ్యాంక్ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందింది. డాక్టీ క్లినిక్స్ ల్యాబ్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న నికిత (27) విధులకు వెళ్లేందుకు ఆక్టివా స్కూటీ (నెం. ూ12జ్4953)పై బయలుదేరగా, ఉదయం సుమారు 8.20 గంటల సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీ చైతన్య కాలేజ్‌కు చెందిన బస్సు (నెం. ూ08ఖజీ7961) ఢీకొనడంతో నికితకు తల, ముఖ భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా, ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రమాదం అనంతరం బస్సు అక్కడ ఆగకుండా వెళ్లిపోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, బస్సు డ్రైవర్ కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అనాధ బాలికలకు అండగా ఉంట

-కోరుట్లనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు




మల్లాపూర్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో తల్లి తండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన ఇద్దరు ఆడపిల్లలకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా జువ్వడి నరసింగరావు ఫోన్ ద్వారమాట్లాడి అనాధలైన ఆ ఇద్దరు ఆడపిల్లలకు ధైర్యం చెప్పారు వారికి అండగా ఉంటామని వారు చదువుకోడానికి సహకరిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏనుగు రాజారెడ్డి పొన్నం భూమానందం మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి మిట్టపల్లి నడిపి రాజారెడ్డి నేరెళ్ల రాజారెడ్డి నిమ్మల రాజేశం ఇనుగుర్తి వినోద్ మురళి సంతోష్ గుండో జి జనార్ధన్ ఎడమల నర్సారెడ్డి ఏనుగు రాజు బద్దం చిన్న రాజారెడ్డి ఎండి అకుర్ ఎలేటి రాజారెడ్డి బద్దం పెద్ద రాజారెడ్డి ముల్క గంగారం తదితరులు పాల్గొన్నారు

# మౌళిక అంశాలపై పట్టు ఉంటేనే టెక్నికల్ ఇంటర్వ్యూలో విజయం

-గీతం యూనివర్సిటీలో గూగుల్ ఇంజనీర్ రోహిత్ కీర్తాంకర్ ఆతిథ్య ఉపన్యాసం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక




సాంకేతిక ఇంటర్వ్యూలలో విజయం సాధించాలంటే డేటా నిర్మాణాల పనితీరుపై అవగాహనతో పాటు మౌళిక అంశాలపై పట్టు తప్పనిసరని గూగుల్ ఏడీఎస్ సొల్యూషన్స్ ఇంజనీర్ రోహిత్ కీర్తాంకర్ స్పష్టం చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'గూగుల్ స్పీకర్ సెషన్: జాబితా, మ్యాప్, ూ(1) మ్యాజిక్' అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. గీతంలోని గూగుల్ డెవలపర్ గ్రూప్ ఆన్ క్యాంపస్ (జీడీజీసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోహిత్ పనితీరు ఆధారిత ఇంజనీరింగ్, డేటా నిర్మాణాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. సమయంస్థల సంక్లిష్టత, సేకరణల పాత్ర, సరైన పనితీరును సాధించేందుకు జాబితాలు, మ్యాపులు, సెట్లను ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో వివరించారు. బిగ్-ఓ సంకేతీకరణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, స్కేలబుల్ అప్లికేషన్ల నిర్మాణానికి మౌళిక అంశాలపై పట్టు అవసరమని సూచించారు. టెక్నికల్ ఇంటర్వ్యూలలో అనుసరించాల్సిన ఆచరణాత్మక వ్యూహాలను పంచుకుంటూ, ముందుగా ప్రాథమిక పరిష్కారంతో ప్రారంభించి, దానిని క్రమంగా మెరుగుపరచాలని, తమ ఆలోచనా విధానాన్ని స్పష్టంగా వివరించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఇంటర్వ్యూ సన్నద్ధత, ప్లాట్‌ఫామ్ ఆధారిత అభ్యాసం, వైఫల్యాల నుంచి నేర్చుకోవాల్సిన అవసరంపై కూడా రోహిత్ మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జీడీజీసీ అధ్యక్షురాలు ఆశ్వికా ఖురానా అతిథిని పరిచయం చేయగా, ఇతర బృంద సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# నీలగిరి సర్వి పేపర్ మిల్లును సందర్శించిన వెంకటరావుపేట గ్రామ రైతులు



మల్లాపూర్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మండలంలోని సిరిపురం గ్రామంలో నూతన కొత్త పోకడలకు అనుగుణంగా రైతులు అవలంబిస్తున్న నీలగిరి సర్వి మరియు పేపర్ మిల్లును వెంకటరావుపేట గ్రామానికి చెందిన రైతులు సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ ఎలాంటి పరిస్థితులు ఎలా ఉన్నాయి మరియు వాటి ద్వారా ఎలాంటి అభివృద్ధి చేసుకోవచ్చు అనే విషయాల గురించి అవగాహన కోసం వెళ్ళినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, ఎల్లాల కృష్ణారెడ్డి ,గుమ్ముల నరేష్, మోత్కూరి రాములు ,చందనగిరి భాస్కర్, నిమ్మల సంజీవరెడ్డి, నిమ్మల హనుమంత రెడ్డి, నానం రాజు రెడ్డి, నూనె రమణయ్య, ఎద్మల రాంరెడ్డి బజార్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట మండలంలో డిసెంబర్ 31న డ్రంక్ డ్రైవ్ తనిఖీలు

ఇల్లంతకుంట డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక




ఇల్లంతకుంట మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది తీవ్రమైన నేరమని, ఇలాంటి కేసుల్లో ఎవరి పేర్లు, సిఫారసులు పనిచేయవని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు.డిసెంబర్ 31న డీజేలు, బాణాసంచా నిషేధమని తెలిపారు. పోలీసు యాక్ట్ అమల్లో ఉన్నందున బహిరంగ నూతన సంవత్సరం వేడుకలకు అనుమతి లేదన్నారు. మండలంలో ప్రత్యేక పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు శాంతియుతంగా నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సాతారంలో వారసంత ప్రారంభం



మల్లాపూర్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వారసంత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అందరికీ కావలసిన నిత్యవసర వస్తువులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ప్రతివారం లభించేలా తక్కువ ధరలకు అన్ని విక్రయించేలా అందరు వ్యాపారులతో మాట్లాడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ కిషన్ ఉప సర్పంచ్ బేటి జగన్ రెడ్డి, వార్డు సభ్యులు విడిసి సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పాదయాత్రను జయప్రదం చేయాలి

-టీఎస్ జేఏ అధ్యక్షులు - కందుకూరి యాదగిరి

తెలంగాణ పత్రిక డిసెంబర్ 30 సూర్యాపేట



సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్క ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూతెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ూజీూ) ఆధ్వర్యంలో జనవరి 5 తారీకు సూర్యాపేట జిల్లా కేంద్రం కోర్టు భవనము నుండి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు నిలువ నీడ లేకపోవడం విచారకరం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.తమ పాదయాత్రకు మద్దతు తెలపాల్సిందిగా ఇతర జర్నలిస్టు యూనియన్ లను కోరారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు యూనియన్లకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశ గాని వెంకట్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గం నాయకులు తాప్సి అనిల్, అసోసియేషన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

ముధోల్:డిసెంబర్30(తెలంగాణ పత్రిక):



గ్రామంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తానని విట్టొలి సర్పంచ్ కాలేవార్ రుచిత-దిగంబర్ అన్నారు. మంగళవారం ముధోల్ మండలంలోని విట్టొలి గ్రామంలో సర్పంచ్ పలు కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా విధి దీపాలు లేని చోట గుర్తించి విద్యుత్ స్తంభాలపై నూతన ఎల్ఈడి బల్బులు(విధి దీపాల)ను అమర్చారు.అదేవిధంగా గ్రామస్తులకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తానని అన్నారు.అంధకారంగా ఉన్న గ్రామం ఇప్పుడు విద్యుత్ దీపాలు అమర్చడంతో కళకళలాడబోతుంది. ఇందుకుగాను నూతన సర్పంచ్ కి గ్రామస్తులు,ఆయా కాలనీ వాసులు అభినందనలు తెలిపారు.

# ముక్కోటి ఏకాదశికి ఆలయాల్లో భక్తుల సందడి

ఇల్లంతకుంట డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇల్లంతకుంట గ్రామంలోని గంగాధరక్షేత్రం, అయ్యప్ప స్వామి ఆలయం, జంగారెడ్డి పల్లె రామలింగేశ్వర స్వామి ఆలయం, ముస్కాన్ పేట నర్సింహస్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు, వ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
బుధవారం
డిసెంబర్ 31 2025
కరీంనగర్



## నూతన సంవత్సర శుభాకాంక్షల బొకేలు, పుష్ప గుచ్చాలు బదులుగ రక్షణ పొందే దుప్పట్లు ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపు**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)30 డిసెంబర్



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్చాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపు నిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా శీతాకాలన్ని దృష్టిలో పెట్టుకుని చలి నుంచి రక్షణ పొందే దుప్పట్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు చలి నుంచి రక్షణగా , చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

## పోత్తూర్ గ్రామంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆలయానికి మోటార్ విరాళం

ఇల్లంతకుంట డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక





ఇల్లంతకుంట మండలం పోత్తూర్ గ్రామంలో వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం వేడుకలు గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు , ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా, పోత్తూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ ఓనర్ కోల నాగరాజు ఆలయానికి మోటార్‌ను విరాళంగా అందజేశారు. ఈ మోటార్‌ను గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు గుంటి అంజయ్య, వార్డు సభ్యులు మౌనిక, మల్లేశం, మహేష్, ఆర్కే రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి : పవన్ కుమార్

కూకట్‌పల్లి డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)





వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి వారిని కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన నాయకులు, ప్రముఖ భవన నిర్మాణదారు పవన్ కుమార్ మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. దర్శనం అనంతరం పవన్ కుమార్ కుటుంబ సభ్యులకు పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మీనర్సింహా స్వామి వారి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.

## బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి

**-పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు**
**-ఆపరేషన్ స్మైల్12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)30 డిసెంబర్




బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు.ఆపరేషన్ స్మైల్12 కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పని చేస్తున్న పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, అనాథ పిల్లలను కేర్ హోమ్‌లకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి ఏటా జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్, ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, జిల్లా డీడబ్ల్యూఓ హైమావతి, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్‌మెంట్ డీసీపీవో సత్యేంద్ర ప్రసాద్, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం



ఇల్లంతకుంట డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, వార్డు సభ్యులు జుట్టు నరేష్, పత్తికుంట పల్లె నాయిని శ్రీనివాస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆటో యూనియన్ అధ్యక్షులు సావనపెల్లి రవి, నరేందర్, మల్లేశం, జి. తిరుపతి, అంజి, జగన్, పరశారమ్ రాజు, నారాయణ, డి. తిరుపతి తదితర పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి లక్ష్య సాధనకై ఐక్య పోరాటం

**-కొడిమ్యాల మండలం పాత్రికేయుల డిమాండ్**

కొడిమ్యాల డిసెంబర్ 30.తెలంగాణ పత్రిక



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాల్సిందేనని, ఆ లక్ష్య సాధన కోసం ఐక్య పోరాటాన్ని కొనసాగిస్తామని టీవీ 5. చొప్పదండి నియోజకవర్గ రిపోర్టర్ బొక్కెన. కృష్ణ కుమార్ స్పష్టం చేశారు.నూతన అక్రిడిటేషన్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అసమంజసంగా, అవాస్తవికంగా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ విధానాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది జర్నలిస్టులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం ఆగబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో అన్ని జర్నలిస్టు సంఘాలను భాగస్వాములుగా చేసుకుని ముందుకు సాగుతామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ సంఘం నిబద్ధతతో పనిచేస్తుందని పేర్కొన్నారు.కొన్ని సంఘాల నాయకులు స్వప్రయోజనాల కోసం జర్నలిస్టులను ఉపయోగించుకుని అనంతరం నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అలాంటి పరిస్థితులను గుర్తించి అనేకమంది జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు.సభ్యుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా తమ టి యూ డబ్ల్యూ జె ఎచ్ 143.సంఘం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం దశాబ్దకాలంగా ఎదురుచూడాల్సి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కేవలం ఒకే ఒక సంఘ నాయకుడి సలహాలు, సూచనలకే ప్రభుత్వం పరిమితమవడం వల్లే ప్రస్తుతం జర్నలిస్టులు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ఇలాంటి పరిస్థితులు కొనసాగితే యావత్ జర్నలిస్టు సమాజం ప్రభుత్వానికి దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించి, ఇప్పటికైనా తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సూర్యాపేట జిల్లాలో 62887 మంది రైతుల నుండి 3 లక్షల 27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



తెలంగాణ పత్రిక, సూర్యాపేట డిసెంబర్ 30

ఈ మేరకు మంగళవారం అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025- 26 ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణకు గాను సూర్యపేట జిల్లా వ్యాప్తంగా ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ,మెప్మా, ఏఫ్ పీఓల ఆధ్వర్యంలో 348 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని , జిల్లా వ్యాప్తంగా 62,887 మంది రైతుల ద్వారా 2 లక్షల 27,320.560 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, లక్ష 258.720 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం కలిపి మూడు లక్షల 27,579.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కింద 782.59 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని, అలాగే బోనస్ కింద మరో 113.65 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసినందుకు గాను ఆయన సంబంధితశాఖలఅధికారులు సిబ్బంది,ఎస్ హెచ్ జి,మెప్మా ,పి ఏ సి ఎస్ సిబ్బందిని అభినందించారు.

## తాగునీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు




ముధోల్:డిసెంబర్30(తెలంగాణ పత్రిక):

మండలంలోని చింతకుంట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు సర్పంచ్ మహాలింగి లక్ష్మి గంగాధర్ అన్నారు.గత కొన్ని ఏళ్లుగా మరమ్మతుకు గురై నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ కొత్త బోరు మోటార్ కు మంగళవారం సర్పంచ్ చొరవతో పునరుద్ధరణ పనులు చేపట్టారు.గ్రామంలో త్రాగునీటి ఎద్దడిని గమనించిన సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించి, మొరాయించిన మోటారు కొత్తగాచేయించారు.అనంతరం నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల దాహార్తిని తీర్చారు, ఏళ్ల తరబడి మూలన పడ్డ మోటార్ ను బాగు చేయించి, తమకు నీటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంపై హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సుజాత,వార్డ్ సభ్యులు గంగారెడ్డి, కారోబారి దుర్గజీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా (తెలంగాణ పత్రిక) డిసెంబర్, 30

మహిళల ఆత్మగౌరానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చాట్ల విజయ-రవీందర్ దంపతులు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేలా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలంతా సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో మహిళలను కోటీశ్వరులుగా చర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు-కోటేశ్వర్ రావు, సీఏలు సూరినేని మాధవి, వనజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు సహకరించాలి :

-సర్పంచ్ దున్నా శ్రీనివాస్.
-సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం



నడిగూడెం డిసెంబర్: 30 (తెలంగాణ పత్రిక)

నడిగూడెం గ్రామ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నడిగూడెం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో మండల విశ్రాంత ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు.ఈ సందర్భంగా సన్మానించిన విశ్రాంత ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, మండల కార్యవర్గ సభ్యులు తూము వెంకటేశ్వరరావు, దున్న అంజయ్య,వేపూరి రాములు,మామిడి నరసింహారావు,శ్రీమతి పి. విజయమ్మ, సీనియర్ పెన్షనర్లు షేక్ హబీబుద్దీన్, షేక్ ఇబ్రహీం, రణబోతు అప్పిరెడ్డి, యలకా వెంకట్ రెడ్డి,పందిరి వెంకటరెడ్డి, ఏనుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలు

-అంకుశ పురం గ్రామంలో పంపిణీ చేసిన సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా (తెలంగాణ పత్రిక) డిసెంబర్, 30

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు ఆత్మగౌరవంతో బతికేలా అనేక మైనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అంకుశాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుషాపురం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా..ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సర్పంచ్ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో ఇచ్చిన నాణ్యత లేని బతుకమ్మ చీరలను ఏ ఒక్క మహిళ కట్టుకోకుండా..పెరటి చేనుల్లో, పొలాల్లో పంటల రక్షణ కోసం వాడుకున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలు నాణ్యతతో ఉన్నందున, మహిళా మంత్రులతో పాటు రాష్ట్రంలోని మహిళలంతా ఇందిరమ్మ చీరలు కావాలంటూ అడుగుతున్నారన్నారు.

# మన గ్రోమోర్ తో రైతులకు మరిన్ని సేవలు : ఏఎంసీ చైర్ పర్సన్ తిరుపతమ్మ.



నడిగూడెం డిసెంబర్:30 (తెలంగాణ పత్రిక)

మండల వ్యాప్తంగా రైతులకు మన గ్రోమోర్ ద్వారా మరిన్ని సేవలు అందించటం సంతోష దాయకమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతిమ్మ సుదీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో మన గ్రోమోర్ ఎరువుల దుకాణంను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ఎమ్మార్పీ ధరకే ఎరువులను మందులను విక్రయించాలని యజమాన్యానికి సూచించారు. ఎరువులు విక్రయంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంపై రైతులకు తగిన సూచనలు సలహాలు అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 1030 మన గ్రోమోర్ సెంటర్లు ఉన్నాయని నడిగూడెం సెంటర్ 1030వ సెంటర్ అని మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ ప్రతాప్ బాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో గోలి మాల్సుర్, వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, నడిగూడెం ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, గుండు మహేంద్ర ప్రసాద్,కాసాని గోపీనాథ్, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి రెడ్డి, ఏరియా కంట్రోలర్ బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ కృష్ణ సాయి, ఏఈఓ పిచ్చయ్య,రైతులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,గుండు విజయ రామారావు,పల్లపు నాగేశ్వరరావు,తంగేళ్ల లింగయ్య,పాలక రంగయ్య, శ్రీరాముల సైదులు,పాలకి రవి,దున్నా గురవయ్య,సమద్, సందీప్, శ్రీను, విజయ్, మన గ్రోమోర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

-సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ
-31 సాయంత్రం 8 గంటల నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం
-16 స్పెషల్ టీంల ఏర్పాటు
-జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 డిసెంబర్

డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రజలకు సూచించారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి నాన్-బేలాబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారి మీదనే కాకుండా వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు లేవని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, బహిరంగ కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని గుర్తు చేశారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు చేయడం, టపాకాయలు వెలిగించడం, బైక్ రేసింగ్‌లు నిర్వహించడం చట్టప్రకారం నేరమని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాల్లో స్పీకర్లు, సౌండ్ బాక్సులు, మైక్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలంటే పోలీస్ అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఒకే విధమైన నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు. అదనంగా, జిల్లా వ్యాప్తంగా పలు కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు, రేపు సాయంత్రం 8:00 గంటల నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం కొరకు 16 ప్రత్యేక బృందాలను (స్పెషల్ టీంలు) నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.యువత నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఖమీ ఊరిలో పరిశ్రమ ఉందా? అయితే గ్రామాభివృద్ధికి నిధులొచ్చినట్లే!

-ఏమిటి ఈ 'సిఎస్ఆర్' నిధులు?
-గ్రామానికి హక్కు ఉందా? ఎలా వినియోగించుకోవాలి?
-పరిశ్రమల లాభాల్లో 2 శాతం స్థానిక అభివృద్ధికే..

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 30 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి

మన ఊరి పొలిమేరలో ఒక పెద్ద ఫ్యాక్టరీ, పరిశ్రమో ఉంటుంది. పగలు, రాత్రి యంత్రాలు నడుస్తుంటాయి. మరి ఆ పరిశ్రమ వల్ల మన ఊరికి వచ్చే లాభం ఏంటి? కేవలం కాలుష్యం మాత్రమేనా? అంటే కాదనే చెప్పాలి. చట్టప్రకారం ఆయా పరిశ్రమలు తమ లాభాల్లో కొంత భాగాన్ని తిరిగి ఆ ఊరి అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి. దీనినే 'కార్పొరేట్ సామాజిక బాధ్యత అంటారు. దీనిపై ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అవగాహన ఉంటే మన ఊరి రూపురేఖలు మార్చుకోవచ్చు. సిఎస్ఆర్ అంటే ఏమిటి? కేంద్ర ప్రభుత్వం 2013లో కంపెనీల చట్టంలో కీలక మార్పులు చేసింది. దీని ప్రకారం.. ఏ కంపెనీకైనా రూ. 500 కోట్ల ఆస్తులు ఉన్నా లేదా ఏడాదికి రూ. 1000 కోట్ల టర్నోవర్ (లావాదేవీలు) ఉన్నా లేదా ఏడాదికి రూ. 5 కోట్ల నికర లాభం వచ్చినా.. ఆ కంపెనీ కచ్చితంగా తన లాభాల్లో 2 శాతాన్ని సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలి.

-గ్రామానికి ఎలా వస్తాయి? (స్థానికులకే మొదటి హక్కు)

చట్టంలోని నిబంధనల ప్రకారం.. ఒక పరిశ్రమ ఎక్కడైతే ఉందో ఆ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికే ఈ నిధులను ముందుగా ఖర్చు చేయాలి. అంటే మీ గ్రామంలో పరిశ్రమ ఉంటే ఆ నిధులపై మొదటి హక్కు మీ గ్రామానిదే. కంపెనీలు తమ ఇష్టానుసారం వేరే ఎక్కడో ఖర్చు చేయడానికి వీల్లేదు. ఈ నిధులతో ఏం చేయవచ్చు? కంపెనీ యజమానులు నేరుగా డబ్బులు పంచరు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తారు. అవి విద్య రంగంలో వినియోగించాల్సి ఉంటుంది అది ఎలా అంటే ప్రభుత్వ పాఠశాలలో గదుల నిర్మాణం, బెంచీలు, కంప్యూటర్లు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సాయం చేయవచ్చు. అలాగే గ్రామంలో కావలసినది ముఖ్యంగా వైద్య సౌకర్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనం, అంబులెన్స్ విరాళం, లేదా ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ఇలాంటి కార్యక్రమాలు చేసి గ్రామస్థాయిలో వైద్యం ద్వారా గ్రామంలోని ప్రజలకు ఆరోగ్యాన్ని అందించవచ్చు. అలాగే గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, బోరు బావుల తవ్వకం ఇలాంటి పనులు చేస్తూ గ్రామంలోని ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవచ్చు.




- మౌలిక సదుపాయాలు:

సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, వీధి దీపాలు, బస్టాండ్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేసి మౌలిక సదుపాయాలను అందించి ప్రజలకు ఆ నిధులను ప్రయోజన పూర్వకంగా ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంటుంది. గ్రామస్థాయిలో ముఖ్యంగా పర్యావరణ కాలుష్యం తొలగించడం అహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి గాను మొక్కలు నాటడం, పార్కుల ఏర్పాటు చేసి వీలైనంత మట్టుకు కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. మరి అలాంటప్పుడు ఆ పరిశ్రమల దగ్గర నిధులు పొందడం ఎలా? చాలా గ్రామాల్లో సర్పంచ్‌లకు, యువతకు దీనిపై అవగాహన లేక అడగడం లేదు. ఈ నిధులు పొందడానికి ఒక పద్ధతి ఉంది. గ్రామపంచాయతీ స్థాయిలో జరిగే గ్రామ సభ తీర్మానం ఎంతో ముఖ్యమైన అంశం ముందుగా గ్రామ సభలో ఆ గ్రామానికి కావలసిన సౌకర్యాలు ఏమిటో (ఉదాహరణకు: స్కూల్ బిల్డింగ్) చర్చించి తీర్మానం చేయాల్సిన అవసరం ఉంటుంది. తద్వారా సదరు పరిశ్రమకి గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ లేదా కార్యదర్శి సంబంధిత కంపెనీ మేనేజ్‌మెంట్‌కు (ఎచ్ ఆర్ లేదా సి ఎస్ ఆర్ విభాగానికి) వినతి పత్రం అందజేయాల్సిన అవసరం ఉంటుంది. "మీ కంపెనీ మా గ్రామంలో ఉంది కాబట్టి, సి ఎస్ ఆర్ కింద మాకు ఈ పని చేసి పెట్టండి" అని కోరాలి. ఆ లేఖ అందుకున్న తదుపరి పరిశ్రమ స్పందించకపోతే, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ప్రతి జిల్లాలో సి ఎస్ ఆర్ కమిటీ ఉంటుంది. కలెక్టర్ ఆదేశిస్తే కంపెనీ కచ్చితంగా నిధులు కేటాయించాలి. ముఖ్యంగా ఈ సమయంలో గ్రామ ప్రజల యొక్క బాధ్యత అలాగే వారి సహకారం ఎంత ముఖ్యమైనది.పరిశ్రమలు కేవలం లాభాలు గడించడమే కాదు, స్థానిక సమాజ బాగోగులు కూడా చూడాలి. గ్రామస్తులు, యువత సమాచార హక్కు చట్టం ద్వారా సదరు కంపెనీ ఎంత లాభాల్లో ఉంది? సి ఎస్ ఆర్ కింద ఎంత ఖర్చు చేసింది? అని వివరాలు అడిగి తెలుసుకోవచ్చు. ప్రశ్నించే తత్వం ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. యువతలో మార్పు రావాల్సిన అవసరం ఎంత ఉంది అలాగే ప్రస్తుత పరిస్థితులలో యువతకు చట్టాల పైన అవగాహన ఖచ్చితంగా ఉండి తీరాలి. సమాజం ఒక గ్రామం అభివృద్ధి పథంలో అంటే ఆ గ్రామంలో ఉన్నటువంటి యువకులు ఒక తాటి పైకి వచ్చి ఊరి యొక్క అభివృద్ధిని కాంక్షించాలి.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగంగా పూర్తి చేయాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం గాంధారి మండలంలోని వండ్రికల్ గ్రామంలో ఆయన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, మొరం, ఇటుకలు వంటి నిర్మాణ సామగ్రి ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉందని, ఈ విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఇంటి నిర్మాణాలు దశలవారీగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెంచాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సమయానికి అన్ని గృహాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. వండ్రికల్ గ్రామంలో మొత్తం 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ప్రస్తుతం బేస్‌మెంట్ స్థాయి వరకు 2 ఇళ్లు, రూఫ్ లెవెల్ వరకు 1 ఇల్లు, స్లాబ్ లెవెల్ వరకు 4 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో పీడీ విజయపాల్‌రెడ్డి, డీఆర్‌డీఓ సురేందర్, ఎంఆర్ఓ



రేణుక చౌహాన్, ఎంపీడీఓ రాజేశ్వర్, మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ డీఈఈ, ఏఈలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాగుల్లో ఇసుకపై దళారుల ఆధిపత్యం!










-ఏ గ్రామంలో ఉన్న వాగులో ఇసుక వారి సొంతమేనా?
-భారీ యంత్రాలతో ఇసుకను తోడుస్తున్న వైనం!
-అధికార యంత్రం నిద్ర వ్యవస్థ దళారుల ఆధిపత్యం?
-మచ్చుకైనా జాడలేని మైనింగ్ శాఖ

అశ్వారావుపేట డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని అనంతారం, గుమ్మడవల్లి, ఖమ్మంపాడు, గాడ్రాల. వంటి ఏజెన్సీ గ్రామాల్లో పకృతి సహజంగా దొరికే ఇసుక ను కొందరు దళారు వ్యవస్థ భారీ స్థాయిలో వాహనాల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామంలోని కొందరు అధికార పార్టీ నాయకుల ఆధిపత్యంతో వాగుల్లో జెసిపిల ద్వారా ఇసుకను తరలించి సొమ్ము చేసుకోవడం మండలంలో సంచలన సృష్టిస్తుంది. పట్టణంలోని అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఇటువంటి కార్యక్రమాల కొనసాగుతున్నాయని భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది. నిత్యం మూడు పూలు ఆరు కాయలు లాగా సాగే ఈ వ్యాపారంలో సుమారు 15 నుండి 25 ట్రాక్టర్ల మేరకు నిత్యం రవాణా జరుగుతుందని అంతేకాకుండా మండలంలో పలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు పేరుతో వాగుల్లో ఇసుకను ఖాళీ చేస్తున్నారని ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ దళారులు కోట్లు కూడబెట్టుకుంటున్నారని విమర్శలు లేకపోలేదు. నియంత్రించాల్సిన శాఖలు సైతం జిల్లాలో కనుమరుగవటంతో వీరు ఆధిపత్యానికి గాని రవాణాకి హద్దు అదుపు లేకుండా పోతుందని దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ కాంగ్రెస్ అని గిరిజనులు భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు. సామాన్యుడు వాగుల్లో ఇసుక తీసుకోవాలంటే రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ ఫారెస్ట్ వంటి ప్రభుత్వ సెక్టార్ల అధికార యంత్రాంగం అనేక ఆంక్షలు పెడతారే తప్ప ఇసుక దందా నాయకులకు మాత్రం రాజా మార్గాలు తెలిసే ఉంటాయని భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు. భద్రాద్రి జిల్లాలోని మైనింగ్ శాఖను తెలంగాణ ప్రభుత్వం ఎత్తేసిందని సంబంధిత అధికార యంత్రాంగం కూడా లేకపోవడమే దీనికి నిదర్శనమని విమర్శలు లేకపోలేదు ఏది ఏమైనా వాగుల్లో భారీ యంత్రాలతో ఇసుక దందాన వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు లేకపోవడం ప్రజలు చేసుకున్న పాపమేనని అంతేకాకుండా కనీసం డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులు ద్వారా అక్రమ రవాణా జరుపుతున్న పోలీస్ శాఖ సైతం పట్టించుకోవడంలేదని భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అక్రమాలపై నిగా పెడితే వాగుల్లో ఇసుక నిల్వలు పెరిగితాయని ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

# జగిత్యాల జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సన్మానం






కొడిమ్యాల డిసెంబర్ 30. తెలంగాణ పత్రిక

కొడిమ్యాల మండలంలోని నూతనంగా గౌడ కుల సభ్యులు ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లకు జగిత్యాల జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు మంగళవారం ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ హాజరయ్యారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో నూతనంగా ఎన్నికైన గౌడ కులానికి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హిమాత్‌రావుపేట సర్పంచ్ మల్యాల అనసూర్య, కొడిమ్యాల, నమిలకొండ ఉపసర్పంచులు గుర్రం నరసయ్య గౌడ్, గోనెపల్లి ప్రశాంత్ గౌడ్‌లతో పాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు చిలివేరి శ్రీనివాస్ గౌడ్, గాజుల లక్ష్మణ్ గౌడ్, పొన్నం అజయ్ గౌడ్, నార్ల శ్రీజ సాయి గౌడ్, మహేష్ గౌడ్, గణేష్ గౌడ్‌లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగించాలి

## -జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి,డిసెంబర్30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



దేశంలో మహాత్మా గాంధీ పేరుతో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని దేశంలోని పేదలు, కూలీలు, గ్రామీణ ప్రజలకు జీవనాధారం కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+రా) కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఉపాధి కల్పించాలనే 2005లో పథకాన్ని తీసుకువచ్చిందని ఆయన అన్నారు ఉపాధి హామీ చారిత్రక సంక్షేమ పథకమని గాంధీజీ పేరు తీసేయడం ద్వారా ఆయన ఆశయాలను, త్యాగాలను తుంగలో తొక్కే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేయడం సరికాదన్నారు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఇదే నిదర్శనమన్నారు గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 90 శాతం నిధులు ఇస్తుండగా, కొత్త చట్టంతో 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని అనడం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడవడమేనన్నారు నిధులు తగ్గించడం,పేరును మార్చే ప్రయత్నం సరికాదని గాంధీజీ ఆశయాలే దేశానికి మార్గదర్శకమని, ఉపాధి హామీ పథకానికి యధావిధిగా గాంధీ పేరు కొనసాగించాలని ఆయన కోరారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాగాంధారి మండలం వండ్రికల్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అక్కడ నిల్వ ఉంచిన కోడిగుడ్ల నాణ్యత, భద్రతా ప్రమాణాల పై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి హాజరైన చిన్నారులతో కలిసి రైమ్స్ పాడిస్తూ, వారి విద్యా ప్రమాణాలు, అభివృద్ధి స్థితిగతులపై ఆరా తీశారు. చిన్నారులతో మమేకమై వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే పోషకాహారం నాణ్యంగా ఉండాలని, పిల్లల శారీరక-మానసిక అభివృద్ధికి ఉపయుక్తంగా కార్యకలాపాలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా, కిటికీలు, తలుపులు దెబ్బతిన్న స్థితిలో ఉన్నాయని గుర్తించిన ఆయన, వాటి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్నారుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలు సురక్షితంగా, పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైన నిధులు సమకూర్చి, మరమ్మత్తుల పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎఇఎశీ ప్రమీల, తహసిల్దార్ రేణుక, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్, సురేందర్, తదితరులు ఉన్నారు.

# వండ్రికల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ తనిఖీ చేసి అసహనం వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాగాంధారి మండలం వండ్రికల్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వరండాలో కూర్చోబెట్టి తరగతులు నిర్వహిస్తున్న విధానం పై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు తగిన తరగతి గదుల్లోనే బోధన జరగాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాల ఆవరణ చుట్టూ చెత్తా చెదారం పేరుకుపోయి ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్న వంట గదిని కలెక్టర్ పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. శానిటేషన్ లో నిర్లక్ష్యం వహించిన పంచాయితి సెక్రటరి వెంకటాచారి కి నోటీసులు జారీ చేయాలని పంచాయతీ అధికారి మురళీ నీ కలెక్టర్ ఆదేశించారు. ప్రైమరీ స్కూల్ లో అందించిన ఫ్రీ స్కూల్ కిట్ మెటీరియల్ చిన్నారులకు అందుబాటులో ఉంచాలని , అన్ని ప్రైమరీ స్కూల్ లో ఫ్రీ స్కూల్ కిట్ చిన్నారులకు ఉపయోగపడేలా ఉపయోగించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, డీఈవో రాజు, డిఆర్డిఓసురేందర్, డిపిఓ మురళి, తహసిల్దార్ రేణుక, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

హుజురాబాద్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు భార్గవ శర్మ అర్చకులు చంద్రావు లు ప్రత్యేక పూజలను చేశారు . స్వామివారికి రావి కంటి రాజు, గర్రెపల్లి నందం, గర్రెపల్లి లక్ష్మీనారాయణ, సూధం సత్యనారాయణ లు పుష్పాలంకరణ కొరకు విరాళం ఇవ్వగా క్యాతం లింగయ్య దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు,, బజ్జూరి శ్రీనివాస్, చిదురాల శివయ్య లు ప్రసాదాలు అందజేశారు,ఈ ఉత్సవాలలో జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ, జుగూరు సదానందం, దేశిని రాధా సదానందం, చుంచు వీరేశం వేముల సారంగం, కూరపాటి సాయి కృష్ణ, దాస్యపు వెంకటరామ్ నరసయ్య, విజిగిరి రవీందర్, పూసాల సతీష్, వేముల వెంకటేష్, తంగళ్ళపల్లి రామ్ కిషోర్, గూడూరు రమేష్ వందలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# "విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం'

సదాశివనగర్, డిసెంబర్30(తెలంగాణ పత్రిక):



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జి తరపున మహేంద్ర ప్రైడ్ నాంది ఫౌండేషన్ ఆధ్వరంలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. డిజిటల్ లిటరసీ,లైఫ్ & ఇంటర్వ్యూ స్కిల్స్ విద్యార్థులకు నేర్పించడం జరిగింది. కోర్స్ అనంతరం టెస్ట్ నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ టెస్ట్ లో ఉత్తమమైన ప్రతిభ సాధించిన విద్యార్థులు బిఎస్సి,బిజడ్సి చదువుతున్న డి.నాగలక్ష్మి,పి.శ్వేతలను కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి,ట్రైనర్ మహిపాల్ లు జ్ఞాపిక అందచేశారు. ఈ కార్యక్రమం లో టాస్క్ కో ఆర్డినేటర్ బి.సరిత,సభ్యులు అనితతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాగాంధారి మండలంలోని మౌనిక ఫర్టిలైజర్ షాప్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లోని ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, తహసిల్దార్ రేణుక , రాజలింగం, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ను సన్మానించిన బిఆర్ఎస్ యువ నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉపసర్పంచిగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డిని బిఆర్ఎస్ యువనాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో పోరాటం చేసిన పోరాట యోధులుగా పేరుగాంచి ఉద్యమకారుడుగా గుర్తింపు పొందిన లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు రానున్న రోజులలో గ్రామ అభివృద్ధిలో కమలాకర్ రెడ్డి ముందు వరుసలో ఉంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు తనను సన్మానించిన బిఆర్ఎస్ యువజన నాయకులకు కమలాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు ఇరిగి సందీప్, దోసల శంకర్, ఎగదండి రవి, చిట్టెంపల్లి బిక్షపతి పటేల్ గొల్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి



సదాశివనగర్, డిసెంబర్30(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల మోడగం గ్రామతో పాటు మల్లుపేట గ్రామంలో మంగళవారం గొర్రెలు,మేకలకు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మోడగం సర్పంచ్ గంగాధర్,మల్లుపేట సర్పంచ్ రమమహేష్ గొర్రెలు,పశు వులకు నట్టల నివారణ మందులు ఉచితంగా వేశారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక అధికారి భాస్కరన్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రాంప్రసాద్, గ్రామస్థులు,గ్రామస్థులు,పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొండూరిని అభినందించిన కేసీఆర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 30



20 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్‌గా సేవలందిస్తూ, సహకార రంగాన్ని విశేషంగా అభివృద్ధి చేసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన కొండూరు రవీందర్ రావుని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించారు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్ ని కొండూరు రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సహకార రంగంలో ఆయన అందించిన సుదీర్ఘ సేవలు, అమలు చేసిన సంస్కరణలు, కరీంనగర్ డీసీసీబీని ఆదర్శ సంస్థగా నిలిపిన తీరును కేసీఆర్ కొనియాడారు నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకును లాభాల బాటలో నడిపించి, రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులకు బలమైన ఆర్థిక అండగా నిలిపిన ఘనత కొండూరు రవీందర్ రావుకే దక్కుతుందని కేసీఆర్ ప్రశంసించారు సహకార రంగానికి ఆయన చేసిన సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజల్లో కొలన్ హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30:

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, గోవింద రాజా స్వామి ఆలయాలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిల్లి ఆంజనేయులు, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, కళ్యాణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, గోగికర్ కరణ్, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సాధికారితసంఘం ఆధ్వర్యంలో జనవరి 1 నుండి 6 వరకు

### అక్కుప్రెషర్, సుజోక్,అయస్కాంత,వైబ్రేషన్ థెరపీ ఉచిత చికిత్స హెల్త్ క్యాంపు

-ఎలాంటి మందులు లేకుండ శరీరంపై ఒత్తిడి కలిగించి,అయస్కాంత పద్ధతుల్లో జబ్బులకు చికిత్స

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 30, తెలంగాణ పత్రిక

వేములవాడలో జనవరి 1 నుండి 6 వరకు వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో జరుగు ఉచిత ఆరోగ్య క్యాంప్ లో వ.ముకేష్ చౌదరి అక్యుప్రేషర్లో డి.ఏ.టీ,మరియు వ.గురుప్రీత్ సింగ్ అక్యుప్రెషర్లో డి. ఏ. టీ, పాల్గొని మోకాలి నొప్పులు, ఉభకాయం, రక్తపోటు, మధుమేహం, గ్యాస్ -మలబద్ధకం ,గర్భాశయ నొప్పి, వెన్ను, కీళ్ళ నొప్పులు ,దీర్ఘకాలిక తలనొప్పి, సయాటికా, కంటి, ముక్కు గొంతు, చెవి సమస్యలు, ఎత్తు పెరగడం, పక్షవాతం, ఫైల్స్ - మలవ్యాధి, డిప్రెషన్, మానసిక ఒత్తిడి,చేతుల్లో, పాదాల్లో తిమ్మిరి - జలదరింపు వంటి వ్యాధుల నయం కొరకు చికిత్య పూర్తిగా ఉచితంగా చేయుదురు.ఇట్టి అవకాశాన్ని అవసరం అన్నవారందరు తప్పని సరిగా సకాలంలో చికిత్సను వినియోగించుకోవాలని నిర్వాహకులు డా!!కొండ దేవయ్య పటేల్ అధ్యక్షులు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం, అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు,మారం కుమార్ జిల్లా అధికార ప్రతినిధి, ఇల్లందుల వెంకటేష్ పట్టణ బీసీ సాధికారిత సంఘము ప్రధాన కార్యదర్శి కోరారు.జబ్బులు ఉన్నవారికి చికిత్స పూర్తిగా ఉచితమని,ఒకే సారి రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు మాత్రం చెల్లించాలని,వ్యాధులకు మందులు లేకుండా చికిత్స పూర్తిగా ఉచితంగా చేస్తారని,జనవరి 1 నుండి జనవరి 6 వరకు ఉదయం 8.00 గంటలనుండి 2.00 గంటల వరకు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు చికిత్స చేస్తారని నిర్వాహకులు కొండ దేవయ్య, పొలాస నరేందర్,మారం కుమార్, ఇల్లందుల వెంకటేష్ ,కూరగాయల మల్లేశం,పిల్లల నర్సింహులు,వేముల రవీందర్ పటేల్ లు తెలిపారు.ఇట్టి ఆరోగ్య ఉచిత



క్యాంపు వివరాలను బీసీ సాధికారిత సంఘం నేతలు,సభ్యులు అందరికి తెలియపరచగలరని, కార్యక్రమంలో పాల్గొని, చికిత్స పొందు వారికి, చికిత్స చేయు డాక్టర్లకు అందుబాటులో ఉండి సహకారాన్ని అందించి ఉచిత ఆరోగ్య క్యాంపు ను విజయవంతం చేయగలరని బీసీ నేతలను,సభ్యులను నిర్వాహకులు కోరారు.

## నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30:

నూతన సంవత్సరం వేడుకలు జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ప్రశాంతంగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని, నిఘా భద్రతను పెంచాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సీఐ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రెండు రోజులపాటు బెల్ట్ షాప్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ నడవకుండా కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్టాప్, స్మశాన వాటికలు, ఈ-సేవ కేంద్రాలు, హెచ్ఎంటి స్మశాన వాటిక, రింగ్ బస్తి చౌరస్తా, ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు, దేవాలయ మెట్లు, హెచ్ఎంటి ఖాళీ స్థలాలు, రాజీవ్ గృహకల్ప ఖాళీ ప్రదేశాలు, గుట్ట చౌరస్తా తదితర ప్రాంతాల్లో నిత్యం పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో అవసరమైతే పత్రిక ప్రకటన విడుదల చేయాలని కూడా వారు కోరారు. దీనికి స్పందించిన సీఐ వెంకటేష్ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తమ వంతు బాధ్యతగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయా బస్తులు మరియు బెల్ట్ షాప్‌ల వివరాలు నమోదు చేసి, ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా



మహేష్‌తో పాటు సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, కోశాధికారి సదానంద్, జర్నలిస్టు రామస్వామి, సిపిఐ నాయకులు సాయిలు, కే. వెంకటేష్, శ్రీనివాస్ చారి, రాధాకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, కుమారస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనుల ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని హెచ్.ఏ.ఎల్ కాలనీలో ఉన్న శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షిణ మార్గం, దేవాలయ గుట్టపైకి మెట్ల దారి, కళ్యాణ మండపానికి ఛానల్ గేట్లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశైలం గౌడ్ ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఇంద్రసేన గుప్తా, ఉపాధ్యక్షులు ఎన్. శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి ఆర్. యాదగిరి, కోశాధికారి ఈ. సురేష్, కార్యదర్శి నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి,



ఇంద్రసేనారెడ్డి, రవీందర్ గౌడ్, టీవీ శ్రీను, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సిహెచ్. బుచ్చి రెడ్డి, అంజి యాదవ్, గోవర్ధన్ రెడ్డి, ఐ.యం. సాగర్, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, గౌడ్ శెట్టి శివ ఈశ్వరరావు, షాకీర్, వెంకట్, నర్సింగరావు, మురళి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2026 క్యాలెండర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

ఎస్సీ మాదిగ సేవా సంఘం భరత్ నగర్ రామంతాపూర్ వారి ఆధ్వర్యంలో నిన్న జరిగినటువంటి ఆంగ్ల నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసినటువంటి రామంతపూర్ 9వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్ అలాగే రామంతపూర్ 9 వ వార్డు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం మాజీ అధ్యక్షులు ముత్యాల జంగయ్య అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం మాజీ జనరల్ సెక్రటరీ చీమ కండ్ల జంగయ్య కు మా కమిటీ సభ్యులకు అలాగే మా బస్తీ పెద్దలకు మా ఆహ్వానాన్ని మన్నించి ఈ యొక్క క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మా కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము



# నూతన పాలకవర్గానికి అభినందనలు

-కాచికల్ అభివృద్ధికి కృషి చేయాలి
-కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

కాచికల్ గ్రామపంచాయతీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఇట్టే లీలా దేవేందర్ రెడ్డీ, ఉపసర్పంచ్ తాతరబోయిన కుమారస్వామి, వార్డు సభ్యులు ఇడపాక ముత్తయ్య, గట్టు ఉపేందర్ లను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్ శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తూ కాచికల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, పరిశుభ్రత, తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించే దిశగా పాలకవర్గం పనిచేయాలని అన్నారు. రాబోయే ఐదేళ్లలో కాచికల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుషాయిగూడ లోని శ్రీ వేంకటేశ్వరుని ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారుఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమం లో ఈఓ వీరేశం సీత రామ్ రెడ్డిచెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి కేశట్టి ప్రసాద్ కోబరినోరి నాగ శేషు కాప్రా సాయి గౌడ్ నీరజారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ కాసుల పోచయ్య కాసుల సతీష్ సుజిత్ క్రాంతి రఘు వెంకట్ గౌడ్ హీరాలాల్ నాయక్ చరణ్ గోపాల్ యాదవ్ సుజిత్ ధమోధర్ చారి సద్నంద్ పూర్ణ యాదవ్ రాకేష్ యాదవ్ మేఘ రాజు అజీజ్ శ్రీకాంత్ రెడ్డి ఖరీం లింగం కిషోర్ కిట్టు రామ్ సంధ్య నిర్మల భవాని సునీత పాల్గొన్నారు

# అప్పిగూడలో వి ఎస్ ఆర్ సిల్క్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

మంగళవారం హబ్సిగూడ ప్రాంతంలో ప్రారంభమైన వి ఎస్ ఆర్ కాంచీపురం లక్ష్మీ వరాహి సిల్క్స్ ఎక్స్‌క్లూజివ్ వెడ్డింగ్ & ఫ్యాన్సీ సారీస్ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంప్రదాయ హస్తకళలు చేనేత వస్త్రాలను ప్రోత్సహించే ఇలాంటి వ్యాపార సంస్థలు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా కాంచీపురం సిల్క్స్ వంటి నాణ్యమైన వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు షోరూమ్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందిస్తూ వ్యాపార రంగంలో మరింత పురోగతి సాధించి కస్టమర్ల విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షోరూమ్ నిర్వాహకులు శ్రీకాంత్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

-సీతారామాలయంలో ఉత్తర ద్వారా ఏర్పాటు
-వేకువ జాము నుండి పోటెత్తిన భక్త జనం

నల్లబెల్లి డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ధనుర్మాసం (పుష్యమాసం) ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్థానిక దేవాలయ అర్చకులు కొండా కృష్ణ స్వామి ఉత్తర ద్వారాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ముక్కోటి ఏకాదశిని వైకుంఠ ఏకాదశి పర్వదినంగా భక్తులు స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని ఉత్తర ద్వారం ద్వారా సీతారామచంద్ర లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి లను దర్శించుకున్నారు. వేకువ జాము నుండి మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాల భక్తులు పోటెత్తడంతో దేవాలయం కిటకిటలాడింది. అనంతరం దేవాలయ అర్చకులు కొండా కృష్ణస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దేవతామూర్తుల దర్శనాన్ని కల్పించారు. ప్రత్యేక పూజలతో పాటు దాతల సహకారంతో ప్రసాద వితరణ చేపట్టారు. గోవిందనామ హరినామ మస్మరణతో దేవాలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచారక సభ్యులు స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలతో పాటు ప్రాయోగిక జ్ఞానం అవసరం

-జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లీడర్ ప్రభు దాన్యం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



న్యాయ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా కోర్టులలో జరిగే ప్రక్రియలపై ప్రత్యక్ష అవగాహన పెంచుకోవాలని జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లీడర్ ప్రభు దాన్యం సూచించారు. మంగళవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని విశ్వభారతి లా కళాశాల ఫైనల్ ఇయర్ హానర్స్ విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కోర్టును సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ కేసుల విచారణను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఫ్యామిలీ కోర్టు, ఫాస్ట్ ట్రాక్ కోర్టు, ఎక్సైజ్ కోర్టుల్లో న్యాయమూర్తులు కేసులను విచారించే విధానం, అడ్వకేట్లు వాదనలు వినిపించే తీరు వంటి అంశాలను పరిశీలించారు. ఈ అనుభవం భవిష్యత్ న్యాయ వృత్తికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ ప్లీడర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, అధ్యాపకులు తేజ శ్రీ, రమ్య, తేజసప్తోజి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బండారు శ్రీ వాణి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



రామంతపూర్ డివిజన్ భగయత్ కాలనీ బాలకృష్ణ నగర్ లోని ఫేస్-1 లో సాంక్షన్ అయి జరుగుతున్న యూజీడి ( అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పనులను వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్ తో పాటు పర్యవేక్షించారు వారితోపాటు బిజెపి నాయకులు జగదీష్ సంకురి కుమారస్వామి, పడిగం నగేష్, పబ్బాల రాము మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# వైకుంఠ ఉత్తర ద్వార దివ్వ దర్శనం



చండూరు డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

చండూర్ శ్రీ వెంకటేశ్వర , శ్రీ సీతారామచంద్ర, ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారు ఉత్తర ద్వారం గుండ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు ఏకాదశి విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం స్వామివారిని భక్తులు నీరాజనాలు అర్పించారు. దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉభయ దేవాలయ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.ద

# వెల్దుర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

-భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,30 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు కుంకుమార్చనలు వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గిరీశ్వర శర్మ కృష్ణమూర్తి గుప్తా శ్రీనివాస్ గుప్తా రమేష్ గుప్తా అశోక్ గౌడ్ వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ మరియు ప్రజలు భక్తులు పాల్గొన్నారు

# శాంతియుతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

-చండూర్ ఎస్సై వెంకన్న

చండూర్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



చండూరు డిసెంబర్ 31 రాత్రిన ప్రజలు పోలీసులఆంక్షలు పాటించాలని చండూర్ ఎస్సై వెంకన్న అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు సూచించిన నిబంధనలను పాటించా లన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మ ద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. పోలీసుల నిబంధనలు ఉల్లంఘించరాదని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. స్నేహపూర్వక వాతావరణం లో సన్నిహితుల తో, కుటుంబ సభ్యుల తో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు.

# ముక్కోటి ఏకాదశి వేళ మానవత్వానికి మారు పేరు

తెలంగాణ పత్రిక డిసెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఖమ్మం సహకార్ నగర్ ప్రాంతం లోని గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ-పునరావాస సంస్థలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెర్రిపోతుల సాయి శివ మానసిక దివ్యాంగులైన చిన్నారులకు భోజన వసతులు ఏర్పాటు చేసి తన సేవాభావాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యం చట్టు నందిని, ఆర్. సైదులు, పి. మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దివ్యాంగ పిల్లల సంక్షేమానికి తోడ్పడిన జెర్రిపోతుల సాయి శివకు సంస్థ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## న్యూ ఇయర్ వేళ ఎస్పీ బ్రేకరీ వారి బంపర్ ఆఫర్

- ఎస్పీ బ్రేకరీ ప్రొప్రైటర్ నీల పున్నం చందర్..




వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని ఎస్పీ బ్రేకరీ వారు న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి, వినియోదారులకు భారీ డిస్కౌంట్ ఇవ్వనున్నారు. న్యూ ఇయర్ వేడుకలకు మండల ప్రజలకు కావలసిన కేకులు, డెకరేషన్ ఐటమ్స్, బేకరీ సంబంధించిన వస్తువులపై, కూల్ డ్రింక్స్ పై డిస్కౌంట్ ధరలకే వినియోగదారులకు అందించనున్నారు. ఎస్పీ బేకరీ ప్రొప్రైటర్ నీల పున్నం చందర్ మాట్లాడుతూ.. వీణవంక మండలంలోని గ్రామ ప్రజలకు ఎస్పీ బ్రేకరి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలకు కేకులు ఆర్డర్ పై, అతి తక్కువ ధరకే అందజేయడం జరుగుతుందని, డెకరేషన్ ఐటమ్స్, ఈవెంట్ ఐటమ్స్ అన్ని ఐటమ్స్ మావద్దే సరసమైన ధరలకు లభించునని, గ్రామీణ ప్రాంత ప్రజలు సదవకాశాన్ని వినియోగించగలరన్నారు.

## వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు: కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ బీరప్ప గడ్డలోని తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉప్పల్ డివిజన్ లోనీ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆ వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి మంగళకరమైన దీవెనలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

కామారెడ్డి జిల్లా తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 30.



కామారెడ్డి జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్తా మాట్లాడుతూ, ఇప్పుడు జరగబోయే శీతాకాల అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారుల అంశాలను ప్రస్తావించిన వారు నిజమైన తెలంగాణ వాదులుగా ఎవరైతే ఉద్యమకారుల అంశాన్ని ప్రోత్సహించని వారు తెలంగాణ ద్రోహులుగా మిగులుతారు. అసెంబ్లీ సమావేశాల్లో 19 మంది మంత్రులు ఏకీభవించేలని నాలుగో తారీఖు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు, అంశాలపై ప్రస్తావన తీసుకురావాలని మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కొరత నిజమైన ఉద్యమ కారుల ఆత్మ బలిదానాలు చేసిన వారు విద్యార్థులు మరియు తెలంగాణ ఉద్యమంలో ఆనాటి ఉమ్మడి రాష్టంలో అహం కారు లపై పోలీసు లాఠీలకు పోలీస్ కేసులకు వెనుకాడని వారు ఈరోజు కూడా ఉద్యమకారుల హామీల హక్కుల పోరాటాలు చేస్తున్నావారు. ఇప్పుడైనా "ఉద్యమకారులారా " ఏకంకండి . ఆనాడు ప్రతేక రాష్ట్ర సాధన కొరకు ఆత్మ బలిధానాలు మరియు ఉద్యమకారులను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం. నీకి గట్టి తరహాలో రాబోయే రోజులలో కాంగ్రేస్ కు కూడ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కారులు తగిన బుద్ధి చెప్పడం జరుగుతుంది. మలిదశ తెలంగాణ ఉద్యమకారుల కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉ దుత గంగాధర్ గుప్త, తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఉప్పల్ ఆర్టీఓ ఆఫీస్ ఏఓ కేవీ కృష్ణారావుకు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న కేవీ కృష్ణారావు మంగళవారం ఉదయం ఉప్పల్ రాజలక్ష్మి థియేటర్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కేవీ కృష్ణా రావును వెంటనే 108 అంబులెన్స్ ద్వారా కామినేని ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటన పై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గెల్లు శ్రీనివాస్, కార్యదర్శిగా జడల శ్రీకాంత్ ఎన్నిక

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా గెల్లు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జడల శ్రీకాంత్ ఏకగ్రీవ ఎన్నికతో మండలంలో ఉత్సాహ వాతావరణం ఏర్పడింది. వీణవంక మండలంలో గ్రామ పాలనను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామంచోటుచేసుకుంది.మండలంలోని అన్ని గ్రామ సర్పంచ్‌ల ఏకగ్రీవ సమ్మతితో వీణవంక మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ ఫోరం అధ్యక్షుడిగా లస్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను, ప్రధాన కార్యదర్శిగా హిమ్మత్‌నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ సమావేశానికి వీణవంక మండలానికి చెందిన మొత్తం 16 మంది సర్పంచ్‌లు హాజరయ్యారు. గ్రామాల అభివృద్ధి, పంచాయతీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ శాఖలతో సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం సర్పంచ్‌ల ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి గెల్లు శ్రీనివాస్ పేరు ప్రతిపాదించగా, అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో ఆయన అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా జడల శ్రీకాంత్‌ను కూడా సర్వసమ్మతితో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న



మండలంలోని సర్పంచ్‌లందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం అనేది కేవలం పదవుల కోసం కాకుండా, గ్రామాల సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు ఒక బలమైన వేదికగా మారాలని తన ఆకాంక్ష అని అన్నారు.మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే సర్పంచ్‌ల ఐక్యత అత్యంత అవసరమని, ఆ ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన బిల్లుల సమస్యలు, నిధుల విడుదలలో జాప్యం, అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు, అధికారుల నిర్లక్ష్యం వంటి అంశాలు చాలా కాలంగా సర్పంచ్‌లను వేధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ ఫోరం ద్వారా సమగ్రంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం సాధించేందుకు తన వంతు పూర్తి బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ బిల్లులు కానివ్వండి, ఊరికి సంబంధించిన మౌలిక సదుపాయాల సమస్యలు కానివ్వండి,ప్రతి అంశాన్ని పట్టుదలతో పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు.ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జడల శ్రీకాంత్ మాట్లాడుతూ, అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌కు పూర్తి సహకారం అందిస్తూ, ఫోరం కార్యకలాపాలను క్రమబద్ధంగా నడిపిస్తానని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్ సమస్య తన సమస్యగా భావించి పనిచేస్తానని, ఫోరాన్ని మరింత క్రియాశీలకంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. సర్పంచ్‌ల మధ్య సమాచార లోపం లేకుండా, ప్రతి సమస్యను సమయానుకూలంగా చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని చెప్పారు. సమావేశంలో పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ, గెల్లు శ్రీనివాస్ నాయకత్వంలో సర్పంచ్‌ల ఫోరం మరింత బలంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయనకు గ్రామ పాలనపై మంచి అవగాహన ఉందని, సమస్యల పరిష్కారంలో చొరవ చూపే వ్యక్తిత్వం ఉందని కొనియాడారు. ఫోరం ద్వారా ప్రభుత్వ శాఖలతో సమన్వయం మెరుగుపడి, గ్రామాల అభివృద్ధికి మరింత వేగం వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ ఏకగ్రీవ ఎన్నికతో వీణవంక మండలంలో సర్పంచ్‌ల మధ్య ఐక్యత మరింత బలపడినట్లు కనిపిస్తోంది. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, పంచాయతీ వ్యవస్థను పటిష్టం చేయడమలక్ష్యంగా సర్పంచ్‌ల ఫోరం ముందుకు సాగుతుందని మండల వాసులు ఆశిస్తున్నారు.

# పలు గ్రామాలలో బాధిత కుటుంబాలకు పలువురు ఆర్థిక సాయం అందజేత

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందిగా, మృతురాలికి నివాళులర్పించి తన కుటుంబానికి నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో రూ 5,016 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలిపాక రజిత -శ్రీనివాస్, ఉపసర్పంచ్ అర్సం శ్రీనివాస్,వార్డ్ సభ్యులు మోరే వసంత-శ్రీనివాస్, సుజాత-కృష్ణ, నాని యాదవ్, అర్సం రాజయ్య, భవాని కుమారస్వామి, కర్రే కొమురయ్య, మల్లేష్ కారోబార్-మోరే మహేష్ పాల్గొన్నారు.

**గంగారంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న అంబటి సురేందర్ రెడ్డి...**

గంగారం గ్రామంలో ఇటివల మరణించిన కొండబోయిన లక్ష్మయ్య (ఉటూర్) అత్తమ్మ, పోలు రాజయ్య కుటుంబాలని అంబటి సురేందర్ రెడ్డి తరపున పరామర్శించి కుటుంబానికీ 25 కిలోలు



బియ్యం, 2000 రూపాయల చొప్పున అర్థిక సాయం అందజేశారు.ఇట్టి కార్యక్రమములో గూడెపు కోమల్ రెడ్డి , నల్ల ఈశ్వర్ రెడ్డి , అంబటి శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్ , కురుమ యాదవ సంఘం నాయకుడు మెర్గవేన రాజయ్య, గ్రామ యువకులు గూడెపు బబ్లు పాల్గొన్నారు.

**పోతిరెడ్డిపల్లిలో మృతుని కుటుంబానికి బిజెపి నేత ఆర్థిక సహాయం..**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేదస్తుడైన మిడిదొడ్డి రాజయ్య వారం



రోజుల క్రితం ఆనారోగ్యం తో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారమందుకొన్న అదే గ్రామానికి చెందిన మండల బిజెపి నేత ఉడుత కుమార్ మంగళ వారం మృతుని ఇంటికెళ్ళి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ 5000 లు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆయన వెంట మిడిదొడ్డి రవి, కిష్టయ్య, సమ్మయ్య లు పాల్గొన్నారు.

# వీణవంక లో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం

- వైభవంగా సాగిన ముక్కోటి ఏకాదశి వేడుకలు..

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన మంగళవారం ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి ఉత్తర పుణ్య ద్వారా దర్శనం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మండలంలోని వైష్ణవ దేవాలయాలలో విష్ణు స్వరూపాలైన దేవతామూర్తులను నూతన వస్త్రాలతో, పుష్పాలతో అలంకరించి, వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల నడుమ, ఉత్తర ద్వార పుణ్య దర్శనాన్ని భక్తులకు కల్పించారు. వీణవంక మండల కేంద్రంలోని అతి పురాతన, ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి, ఉత్తర



ద్వార పుణ్య దర్శనం ఏర్పాట్లు ఘనంగా ఏర్పాటు చేశారు. భక్తులు ఉదయం ఐదు గంటల నుండి క్యూలైన్లో నిలబడి, ఉత్తర ద్వార దర్శనాన్ని వైకుంఠ వాసున్ని స్మరిస్తూ దర్శించుకుని, భక్తులు సంకల్ప సిద్దితో, కలియుగ దేవుడైన విష్ణు అవతారమైన, శ్రీ వెంకటేశ్వర స్వామికి, అభిషేకం, అర్చనలు చేస్తూ, పూలమాలతో, తులసీదళాలతో చేసిన మాల వేస్తూ, నూతన వస్త్రాలతో అలంకరించి, అక్షింతలతో వేస్తూ, వెంకటేశ్వరుని అనుగ్రహ సిద్ధి కోసం, దీప, దూప, నైవేద్యాలు సమర్పిస్తూ, టెంకాయ కొట్టి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి స్వర్గలోక పుణ్య ప్రాప్తి కలుగుతుందని, పర్వదినాన ఉపవాస దీక్షతో, వెంకటేశ్వర్లు దర్శిస్తే,సకల కోరికలు నెరవేరుతాయని, కలియుగ భగవంతుడైన శ్రీ వెంకటేశ్వరని స్మరిస్తే సకల అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సకల సంపదలు కలుగుతాయని, పాడిపంటలతో గ్రామ ప్రజలందరూ తులతూగుతారని అన్నారు.

# కేంద్రం తెచ్చిన కొత్త నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి : జూలకంటి రంగారెడ్డి

- బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 30:(తెలంగాణ పత్రిక):-

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నూతన కార్యవర్గానికి పూలమాలలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కాలరాసేందుకు కేంద్రం కుట్ర చేసిందన్నారు. కార్మికుల సంక్షేమం ఈ చట్టాలతో తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. సంఘం పెట్టకుండా నిబంధనలు పెడుతున్నారని, 8 గంటల పని విధానాన్ని బదులు 12 గంటల పని విధానం తెచ్చారని దీనివలన కార్మికుల చేత వెట్టి చాకిరీ చేస్తున్నారన్నారు. కార్మికుల చట్టాలు నిర్వర్యం అయ్యాయని చెప్పారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన, కొత్త చట్టాలను రద్దు చేసేంత వరకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు సీఐటీయూ లో ఉంటే వారికి పని, జీవిత భద్రత కలుగుతుందని చెప్పారు. ఆపదలో ఉన్న వారికి సంఘం అండగా నిలుస్తుందన్నారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేస్తున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మికుల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. నూతన కార్యవర్గం



కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు బి ఎం నాయుడు, మంద రాజు, నూతన అధ్యక్షులు ఎస్ కే పాషా, ఉపాధ్యక్షులు ఎస్పీ నాయుడు, గోవర్ధన్ రెడ్డి, బుజ్జిబాబు, రాంబాబు, కోటేశ్వర రావు, ప్రసాద్, రెడ్యా నాయక్, శ్రవణ్, సైదులు, యాదగిరి, బాబు, గౌస్, నరేష్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

# అక్రమ షెడ్ల పై బడంగ్పేట్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు

**– షెడ్ల నిర్మాణాలు అరికట్టాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి**

బడంగ్ పేట్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక ):





రంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఏర్పాటైన జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ కమిషనర్‌కు మంగళవారం అక్రమంగా నిర్మాణం చేస్తున్న షెడ్ల పై ఫిర్యాదులు అందాయి. ప్రస్తుతం మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు పరిపాలనా పనుల్లో నిమగ్నమై ఉన్నారని, ఇదే అవకాశంగా తీసుకుని కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల పక్కన సెట్ బ్యాక్ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తూ వ్యాపార సముదాయాలు,షాపింగ్ షెడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. దీని వల్ల రహదారులు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందని, అలాగే రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉందని ఫిర్యాదులో వివరించారు. పాదచారులు, విద్యార్థులు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గండి పడుతుందని,ప్రభుత్వ భూములు కూడా ఆక్రమణకు గురవుతున్నాయని, పట్టణ ప్రణాళిక నిబంధనలు పూర్తిగా విస్మరించబడుతున్నాయని తెలిపారు. అక్రమ షెడ్లను వెంటనే తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి



ESTD: 2024 Regd No:705/2024
భూముల పరిరక్షణ సమితి తెలంగాణ
BHOOMULA PARIRAKSHANA SAMITHI TELANGANA
GODUKONDLA PRAVEEN PRESIDENT | PALLAPU VIJAY CHAIRMAN | GANGALA SRISAILAM VICE PRESIDENT | MANDHA LINGAM TREASURER

ఫోన్ నెంబర్:-7331178782

ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సమితి నాయకులు డిమాండ్ చేశారు.

# గ్రామ సర్పంచులు వార్డ్ మెంబర్లు బాధ్యతగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలి

**– ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులకు సన్మానం**

**– అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 30:(తెలంగాణ పత్రిక):-





నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో సిపిఎం బలపర్చగా గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు సన్మానించారు. అనంతరం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఖరీదు గా మారినా ఈ ఎన్నికలో సిపిఎం పార్టీ అభ్యర్థులగా పోరాడి విజయం సాధించారని చెప్పారు. ఎన్నికలో ఎన్ని ఒత్తడిలు వచ్చినా లొంగకుండా పార్టీ, ప్రజల పక్షాన నిలబడడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఎర్రజెండా విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చేతన్యవంతులుగా చేయాలన్నారు. ప్రజల్లో మంచి ప్రజాప్రతినిధులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ద్రవ్య రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, జాతంగి సైదులు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి,అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మైదానం శుభ్రం చేయించిన వార్డ్ సభ్యుడు

భిక్కనూర్, డిసెంబర్ 30 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు పట్టణ కేంద్రంలో శ్రీరామ్ నగర్ కాలనీలో పాఠశాల క్రీడా మైదానంను గ్రామభివృద్ధికి తోడ్పడే విధంగా, క్రీడా ప్రేమికులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు క్రీడా ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తీసేయించారు క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు.13వ వార్డు సభ్యుడు హౌజి కరణ్ ఆధ్వర్యంలో,రైసింగ్ ఆర్గనైజేషన్ టీం సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. క్రీడాకారులు నిర్బంధాలు లేకుండా సాధన చేయడానికి, మ్యాచ్‌లు నిర్వహించడానికి అనువుగా ఉండేలా క్రీడా ప్రాంగణం మొత్తం శుభ్రపరచడం, చెత్త తొలగించడం, మైదానం సమతలీకరణ వంటి పనులు చేశారు. ఈ సందర్భంగా 13వ వార్డు సభ్యుడు హౌజి కరణ్ మాట్లాడుతు,“గ్రామ యువత ఆరోగ్యంగా ఎదగాలంటే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి.అందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడం మన బాధ్యత” అని తెలిపారు. రైసింగ్ ఆర్గనైజేషన్ టీం సభ్యులు గ్రామంలోని క్రీడాకారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని చెప్పారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, సామూహిక భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

# బీడీ కార్మికులకు రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచాలి

**– బి. మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు.**

**– బోధన్ పట్టణంలో నీ మంగళవారం రోజు**

తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 30 బోధన్ మండలం:





రాకాసి పేటలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీడీ కార్మికులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుకై, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఈపీఎఫ్ పెన్షన్ల పెంపుదలకై బీడీ కార్మికులందరూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పోరాటానికి సిద్ధం కావాలనిపిలుపునిచ్చారు. 27వ తారీఖున నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీలో యూనియన్ తీర్మానం చేసిందని తెలిపారు. అదేవిధంగా పనిచేస్తున్న కార్మికులు 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి, 58 సంవత్సరాలకు రాజీనామాలు చేసినటువంటి కార్మికులకు ఇచ్చేటటువంటి ఈపీఎఫ్ పెన్షన్ కేంద్ర ప్రభుత్వం వెంటనే 9వేల రూపాయలకు పెంచి ఇవ్వాలని బి. మల్లేష్ డిమాండ్ చేశారు. రాజీనామాలు చేసిన తర్వాత ఇచ్చేటటువంటి పెన్షన్ అతి తక్కువ కాడికి వస్తుందని అది కార్మికుల అనారోగ్యాలకు అయ్యే మందుల ఖర్చులకు కూడా సరిపోవడం లేదని అందుకని పై డిమాండ్ల సాధనకై బీడీ కార్మికులందరూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు జరిగే పోరాటానికి సిద్ధం కావాలని బి. మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి. మల్లేష్ తో పాటు టి యు సి ఐ నాయకులు ఏ. గంగారాం, మీడియా కార్మిక కమిటీ నాయకులు ఇంద్ర, సవిత, రమా, మంజుల, నాగమణి, సావిత్రి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం

**– బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వెల్దండ మాజీ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి వెంకటయ్య మృతి చెందడంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ఆర్థిక సహాయం అందించారు, కందుకూరి వెంకటయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ సహచరుల ద్వారా తెలుసుకున్న జూపల్లి భాస్కర్ రావు వెంటనే పదివేల రూపాయలను వెంకటయ్య కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. జూపల్లి భాస్కర్ రావు యువసేన సభ్యులు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ఎవరికైనా ఏ ఆపద వచ్చిన వెంటనే ఆదుకునే వ్యక్తి జూపల్లి భాస్కర్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో, జూపల్లి సర్పంచ్ అనూష జగపతి, బిఆర్ఎస్ మండల నాయకులు అప్పల శేఖర్ గౌడ్, భాస్కర్ రావు యువసేన సభ్యులు ఎండి సిరాజ్, సత్యం యాదవ్,శివ యాదవ్ చంద్రాయన్ పల్లి బిఆర్ఎస్ నాయకుల తదితరులు ఉన్నారు.

# జ్యోతిర్మఠ పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద సరస్వతి జీ మహారాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

జ్యోతిర్మఠ పీఠాధిపతులు, శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ డైరెక్టర్ శ్రీ వాసుదేవానంద సరస్వతి జీ మహారాజ్‌ను కాప్రా డివిజన్ అశోక్ మణిపురి కాలనీ శ్రీ లలితా త్రిపురసుందరి పీఠం లోఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహారాజ్ ఆశీస్సులు స్వీకరించి ధర్మం సంస్కృతి ఆధ్యాత్మిక విలువలు సమాజానికి ఎంతగానో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవలు దేశవ్యాప్తంగా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందిస్తున్నాయని ప్రశంసించారు శ్రీ వాసుదేవానంద సరస్వతి జీ మహారాజ్ ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో శాంతియుతంగా ఉండాలని ఆశీర్వదించారు ఈ భేటీ సందర్భంగా ధార్మిక, సామాజిక అంశాల పై సార్థక చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వేదాంత భజన మందిరంలో వైకుంఠ ఏకాదశి పూజలు

**– ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



తెలంగాణ పత్రిక, సూర్యాపేట డిసెంబర్ 30

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత బజన మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ముఖముగా శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు ప్రత్యేకంగా అభిషేకము అలంకరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ గండురీ రమేష్ శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వరరావు నకరీకంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్ మందిరం అర్చకులు ధరూరీ సింగరాచార్యులు,రాఘవ చార్యులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

వైకుంఠ ఏకాదశి సందర్భంగా రామంతాపూర్ లోని శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ విజయ భారతి దేవాలయ ట్రస్టీ చైర్మెన్ నర్సింహా రెడ్డి ఆలయ ధర్మకర్తలు గూడామణి విజయ్ భాస్కర్ గంగ పుత్ర ముత్యాల బాబు బులెట్ అశోక్ పూస సత్యనారాయణ అంబికా శోభ సచిన్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ నామ్ రాజీ రెడ్డి సతీష్ గౌడ్ రాజు సత్యనారాయణ రామ్ రాజు రాజు సత్తి రెడ్డి షాగా శ్రీధర్ సందీప్ భాస్కర్ జిల్ల అరుణ్ సాయి లింగం సంధ్య రాణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి, రాజు పటేల్



ఓదెల/ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని భాయమ్మ పల్లె గ్రామంలో నూతన సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు పటేల్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పడాల భాగ్యలక్ష్మి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ందరికీ ఒకే విధంగా ఉండేలా ప్రతి ఒక్క మహిళా సభ్యురాలికి చీరలను అందించాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్నికల ముందు మహిళా సంఘ సభ్యులు అందరూ ఒక డ్రెస్ కోడ్ ఉండేలా చీరల పంపిణీ చేయడం జరిగిందని అంతలో ఎన్నికలు కోడు రాగానే పంపిణీ కార్యక్రమం పంపిణీ కార్యక్రమం ఆపేయడం జరిగిందని ఇప్పుడు మిగిలిన మహిళా సభ్యులందరికీ చీరలను పంపిణీ చేస్తున్నామని. ఇవే కాకుండా ఇంకా కావాల్సి ఉంటే చీరలను పంపిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు పటేల్ , ఉప సర్పంచ్ గాలి రాజుయాదవ్, వార్డ్ మెంబెర్స్ పడాల సరితా, మద్దూరి మమతా, దయ్యాల సునీత అధ్యక్షురాలు ఆలేటి స్వప్న నాయకులు కావటి రాజు యాదవ్ దయ్యాల తిరుపతి మద్దూరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## మంగాపురం కాలనీలోని వెంకటేశ్వర స్వామి ని ఉత్తర ద్వారశీ దర్శనం చేసుకున్న బండారి లక్ష్మారెడ్డి

- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల మంగాపురం కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వారశీ దర్శనం చేసుకున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ ఇ.ఓ రవీందర్ రెడ్డి స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, సాయి కుమార్ రామకృష్ణ నవీన్ గౌడ్ అశోక్ రెడ్డి చారి బాలయ్య గౌడ్ శివాజీ శ్రీనివాస్ గౌడ్ దుర్గారెడ్డి శేఖర్ గౌడ్ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వేంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు.

- ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు.
- భక్తులతో పోటెత్తిన జమ్మికుంట ఆలయ పరిసరాలు.
- భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ.



హుజురాబాద్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించు కునేందుకు వేకువజాము నుండే భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ పరిసరాలన్నీ 'గోవిందా' నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్నాయి. ఏకాదశి పర్వదినం కావడంతో ఆలయ అర్చకులు స్వామివారికి తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనం కోసం వైకుంఠ ద్వారాలను తెరిచారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు ఏర్పాట్లు చేశారు.

## పతంగులకు చైనా మంజా ధారలు వాడితే కఠినచర్యలు తప్పవు

- ఎల్లారెడ్డి సీఐ దొరగారి రాజిరెడ్డి

కామారెడ్డి ,డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి సర్కిల్ నిషేధించిన చైనా మాంజా (సింథటిక్, నైలాన్ దారం) విక్రయాలు, వినియోగంపై పోలీసులు నిఘా పెంచారని సీఐ ఎల్లారెడ్డి, దొరగారి రాజారెడ్డి తెలిపారు. రాఖీ, సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజా ఎక్కడా విక్రయించకూడదని, గోడౌన్లు, మార్కెట్లపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారైన ఈ చైనా మాంజా వాడటం వల్ల పక్షులు, పశువులు, సాధారణ ప్రజలు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. గాలిపటాలు ఎగరేసే సమయంలో అనేక పక్షులు6 తీవ్రంగా గాయపడిన సందర్భాలు ఉన్నాయి. చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా ఏడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ కుమార్ దుకాణ సముదాయ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో శానిటరీ న్యాప్కిన్ అవగాహన సదస్సు

సదాశివ్ నగర్, డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల లోని ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. శోభారాణి అధ్యక్షత వహించారు. మహిళల ఆరోగ్యం, మాసిక ధర్మ పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "మై ప్యాడ్ మై రైట్" కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, స్వయం సహాయక సంఘాల ద్వారా శానిటరీ న్యాప్కిన్ల తయారీని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎస్.ఎస్.నగర్ వైద్యాధికారి డా. ఆస్మా



ఋతు చక్రంలోని ఫాలిక్యులర్ దశ, ఓవరీయన్ దశలు, హార్మోన్ల పాత్ర, హెచ్‌పీవీ, హెచ్ఐవీ వంటి వ్యాధులు మరియు ప్రజనన ఆరోగ్యంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన శానిటరీ న్యాప్కిన్ల నమూనాలను విద్యార్థినులకు పంపిణీ చేసి, వాటి వినియోగం, లాభాలు, సురక్షిత పారవేయు విధానాల పై



వివరించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు బ్యాంకింగ్, ఆర్థిక అవగాహన ఎంతో కీలకమని తెలిపారు. సిడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఆర్.వై. గంగాధర్ రావు సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్రను వివరించారు. స్వయం సహాయక సంఘ సభ్యురాలు శ్రీమతి ఎన్. లత తన అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు.

## ఆంగ్లనూతల సంవత్సరంలో మన ఆలోచనలు ఏ విధంగా ఉండాలి

- కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,డిసెంబర్ 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆంగ్ల నూతన సంవత్సరం అనేది ప్రతి సంవత్సరం జనవరి 1 ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ముఖ్యమైన రోజు పాత సమాచారం వీడ్కోలు పలికి కొత్త ఆశలు కొత్త సంకల్పయాలతో ముందుకు సాగేందుకు ఈరోజు ప్రతి ఒక్కరికి ఒక కొత్త ఆరంభంలా ఉంటుంది. నూత నసంవత్సరం మనం ఎలా ఉండాలి మన ఆలోచనలు ఏ విధంగా ఉండాలి కేవలం సంబరాలకు మాత్రమే కాకుం డా మన జీవన విధానాన్ని మెరుగుపరుచుకునే అవకాశం కలిగించాలి గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకొని మంచి అలవాట్లు పెంపొందించుకోవాలి. సమ యం విలువను గుర్తించి క్రమ శిక్షణతో బాధ్యతతో జీవించా లని ఆలోచనలు అందరికీ ఉండాలి. ప్రతి ఒక్కరికి మంచి చేయాలని, సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని భావించి నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తే అది విజయవం తమై సానుకూల ఫలితాలను ఇస్తుంది. విద్యార్థుల లక్ష్యాలు వారి జీవితంచాలా ప్రాముఖ్యత కలిగినది వారు ఈ




సంవత్సరంలో చదువులో మెరుగైన ఫలితాలు సాధిం చాలని లక్ష్యాన్ని పెట్టుకుంటారు రోజు సమయ పాలనలో చదవడం పోటీ పరీక్షలకు సిద్ధ మవడం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం వంటి లక్ష్యాలు ముఖ్యమైనవి అలాగే క్రీడలు కలలు వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టి మంచి పౌరులుగా మారాలని సంకల్పంతో విద్యార్థులు ఉండాలి సాధారణ ప్రజల నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యులు స్నేహితునలతో కలిసి ఆనందంగా స్వాగతిస్తారు. ఈ సంవత్సరంలో ఆరోగ్యం బాగుండాలి ఆర్థికస్థిరత్వం రావాలి కుటుంబంలో శాంతి సుఖ శాంతులు ఉండాలని ఆశలు ప్రజల ఆలోచనలు ఉంటాయి. కొందరు చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గం లో నడవాలని నిర్ణయించుకుం టారు.



దేశాభివృద్ధిలో భాగస్తు లు కావాలి స్నేహితులు బంధు వులతో ఆనందంగా గడపాలి. ఆంగ్ల నూతన సంవత్సరం మన జీవితానికి ఒక కొత్త దిశను చూపించే అవకాశం ఈ సంవత్సరం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సమాజపరంగా కూడా ఆలోచించాలి దేశానికి ఉపయోగ పడేలా లక్ష్యాలు పెట్టుకొని ముందు సాగితే నిజమైన నూతన సంవత్సర సార్థకత అందుతుంది. మంచి ఆలో చనలు కష్టపడి పని చేయాలని సంకల్పంతో నూతన సంవత్సరాన్ని సాధతిద్దాం గతంలోని అపజయాలని సమీక్షించు కొని విజయాల వైపు అన్ని రంగాల వారు అడుగులు వేయాలి పర్యావరణ పరిరక్షణ చెట్లు నాటడం మత ఘర్షణలను వదిలి పెట్టి మానవులంతా ఒకటే అనే భావనతో అందరం కృషి చేయాలి న్యూ ఇయర్ అంటే తాగడం తందానలు ఆడటం, శాంతి భద్రతలకు విఘాతంక కలిగించడం కాదు. నీవు నేను మనం అంతజనం. సర్వేజన సుఖినోభావంతు.

## అధినేత కేసీఆర్ ను కలిసిన మాజీమంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను మంగళవారం నంది నగర్ లోని ఆయన నివాసంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కి మంచి ఫలితాలు రావడం పట్ల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కెసిఆర్ అభినందించారు. ఇదే ఉత్సాహంతో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. దయాకర్ రావు తో వెళ్లిన ఎన్ఆర్ఐ ఎర్రం రెడ్డి తిరుపతి రెడ్డిని శాలువాతో కేసీఆర్ సన్మానించారు.

## పుతిన్ అధికారిక నివాసం పై దాడి

-మొదటి పేజీ తరువాయి: అయితే ఆ డ్రోన్‌లను వైమానిక రక్షణ వ్యవస్థ కూల్చివేసిందని అన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదని అన్నారు. అమెరికాతో చర్చల ప్రక్రియ నుండి వైదొలిగే ఉద్దేశం లేదని, అయితే ఉక్రెయిన్ క్రిమినల్ పాలన క్షీణత కారణంగా ఉగ్రవాదం వైపు మళ్లిందని అన్నారు. దీంతో శాంతి ప్రక్రియలో 'రష్యా చర్చల స్థానం' సవరించబడుతుందని అన్నారు. అయితే పుతిన్ అధ్యక్ష నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడిని వ్యాఖ్యలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. సుమారు నాలుగు సంవత్సరాల సుదీర్ఘ యుద్ధానికి ముగింపు పలకడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో తాను చేసిన భాగస్వామ్య ప్రయత్నాలను రష్యా వాదన అణిచివేసిందని ఆరోపించారు. పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ దాడిపై ట్రంప్ ఆగ్రహంగా ఉన్నారని, ఇటువంటి నిర్లక్ష్యపు చర్యను తాను ఊహించలేనని ట్రంప్ పేర్కొన్నట్లు రష్యా విదేశాంగ విధాన సలహాదారు యూరి ఉషకోవ్ తెలిపారు. పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి చేసిందనే వార్తలపై ప్రధాని మోడీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించడానికి దౌత్యపరమైన ప్రయత్నాలపై దృష్టి పెట్టాలని రెండు దేశాలను కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్ ను సన్మానించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



కామారెడ్డి, డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం మంగళవారం ముదురాజ్ మహాసభ ఆధ్వర్యంలో జరిగింది ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామ సర్పంచ్ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ ని రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి సన్మానించారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులతోపాటు శాసన మండలి చైర్మన్ బండా ప్రకాష్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఉమ్మడి రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు సూపర్ శంకర్ ముదిరాజ్ మహాసభ నాయకులు రాష్ట్రం నుంచి వచ్చిన నలుమూలల గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ -2025 లో పెద్దమడూర్ విద్యార్థి ప్రతిభ

దేవరుప్పుల, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా మంగళవారం జనగామ పట్టణంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాల లో జరిగిన జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో (12) మండలాల నుంచి ముగ్గురి చొప్పున ఎంపిక చేసి వారికి జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. రాష్ట్ర స్థాయికి ముగ్గురిని ఎంపిక చేయగా (3) వ స్థానం లో పెద్దమడూర్ ఉన్నత పాఠశాలకు చెందిన బబ్బూరి మనోజ్ కుమార్ ఎంపికయ్యారు. ఎంపికైన మనోజ్ కుమార్ కు రాష్ట్ర స్థాయి లో జనవరి 4 వ తేదిన సిద్దిపేటలో రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ ఉంటుందని ఎంఈఓ కళావతి తెలిపారు. ఈ సందర్భంగా బబ్బూరి మనోజ్ కుమార్ ను దేవరుప్పుల ఎంఈఓ కళావతి హెడ్మాస్టర్ డి. అశోక్, గణిత టీచర్ బెహరా, రవికాంత్, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థి మనోజ్ కుమార్ కు అభినందలు తెలిపారు.



## 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేయాలి

-బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్

కామారెడ్డి ,డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మంగళవారం హైదరాబాద్ నల్ల కుంటలో బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయం లో బహుజన వామపక్ష కార్మిక సంఘాల జెఎసి సమావేశం బిఎల్ టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్, సిద్ది రాములు అధ్యక్షతన జరిగింది, ఈసమావేశంలోహ.సిద్దిరాములు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, గంగాశంకర్, పోశట్టిమల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు, శేక్ షావాలి జాతీయ నాయకులు,దానయ్య రాష్ట్ర నాయకులు, శివాణీ,రాష్ట్ర నాయకు రాలు,ఖాలిల్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కే,చంద్రశేఖర్, ,రాష్ట్ర అధ్యక్షులు, ,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు, నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర కార్మిక మంత్రి కి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించాయి. జనవరి 5సోమవారం రోజు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా



అన్ని జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇవ్వాలని, అన్ని జిల్లా ల్లో మండల, డివిజన్ కేంద్ర ల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని, జనవరి15 నుండి 25 వరకు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సదస్సులు నిర్వహించాలని తర్వాత రాష్ట్ర సదస్సును హైదరాబాద్ లో లో జరపాలని ఈ సమావేశం నిర్ణయించింది. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని అలాగే రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను అమలు చేయడానికి తీసుకొచ్చిన ఆర్డినెన్స్ లను రద్దు చేయాలని నిరసన మరియు ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల కిందికి తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక రంగాన్ని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని మోదీ ప్రభుత్వ నిర్ణయం కార్మిక వర్గానికి సమ్మెకు కనీస వేతన చట్టం మరియు పనిగంటలు గ్రాటివిటీ ఈపీఎఫ్, పీఎఫ్ వంటి హక్కులను రాకుండా నిర్వీర్యం చేస్తుందని (2019) కోడ్ పారిశ్రామిక సంబంధాల మరియు(2020) కోడ్ సామాజిక భద్రత( 2020 )కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020) లు 2020లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల అమల్లోకి వస్తున్నాయని కేంద్రం ప్రకటించడాన్ని అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు అన్నారు.

## తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర స్థాయి హాకీ క్రీడాకారులు

కామారెడ్డి, డిసెంబర్ 30, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాగర్గుల్ గ్రామానికి చెందిన యువ హాకీ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా, తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్గుల్ గ్రామంలో హాకీ క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన క్రీడా పరికరాల నిమిత్తం సుభాష్ రెడ్డి గారిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి ఎలాంటి ఆలస్యం లేకుండా క్రీడా పరికరాలను అందజేయడం జరిగింది. సమావేశంలో సుభాష్ రెడ్డి గారు



క్రీడాకారులను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగడం తనకు గర్వకారణమని తెలిపారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాదు, క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా హాకీతో పాటు ఇతర క్రీడల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన మౌలిక వసతులు, క్రీడా పరికరాల కల్పనలో ముందుంటామని సుభాష్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. యువ క్రీడాకారులు పట్టుదలతో సాధన కొనసాగిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, వారి లో నూతనోత్సాహాన్ని నింపారు.

## తిరుమలలో సీఎం రేవంత్ రెడ్డి కలిసిన దొంత రమేష్

- నియోజకవర్గంలో ఇటీవల జరుగుతన రాజకీయ పరిణామాలను వివరించారు.
- అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి నీ కోరారు
- వోడితల ప్రణవ్ నాయకత్వము లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైంది.
- మున్సిపాలిటీ ఎన్నికల్లో జమ్మికుంట హుజురాబాద్ కైవసం చేసుకుంటాం.

హుజురాబాద్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

తిరుమలలో మంగళవారం రోజు ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సందర్భంగా, తిరుమలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ ఈ



సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, నాశ్రేయోభిలాషులకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలో ఇటీవల జరుగుతన రాజకీయ పరిణామాలను వివరించారు. అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి నీ కోరారు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని దీవెనలు ప్రజలందరికీ కలగాలని ఆ వైకుంఠ నాధుడిని కోరుకుంటూ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మాండ్లు కు ఘన సన్మానం.

-డ్వాక్రా మహిళా సంఘాల గ్రామ సిఏల ఆధ్వర్యంలో...

పోతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 30.

పోతంగల్ మండల కేంద్రంలోని డ్వాక్రా మహిళ సభ్యులు గ్రామ సిఏల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మాండ్లు కు మంగళవారం ఘనంగా సన్మానించారు. తమ డ్వాక్రా సంఘానికి చెందిన సభ్యురాలు సర్పంచ్ గా గెలవడం చాలా ఆనందంగా ఉందని డ్వాక్రా సంఘ సభ్యులు పేర్కొన్నారు. రాజకీయాల్లో



మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. డ్వాక్రా సంఘాల అభివృద్ధికి పాటుపడతానని ప్రతి డ్వాక్రా మహిళ కు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని సర్పంచ్ కల్లూరి సంధ్య పేర్కొన్నారు. గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే డ్వాక్రా సంఘ సభ్యులు తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గ్రామ సీఏలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయనీ కీ భక్తులు వేల సంఖ్యలో వచ్చి స్వామివారి దర్శించుకున్నారు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. డిసెంబర్ 30.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఈరోజు వైకుంఠ ఏకాదశి కావున భక్తులు వేల సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఉదయం 5.గంటల నుండి. భజన సంకీర్తనలు. హరి నామ సంకీర్తన భజన కార్యక్రమం మరి అలాగే కోలాటం భరతనాట్యం సాయంత్రం 9. గంటలకు స్వామి వారి ఊరేగింపు. ఉంటుందని అలాగే ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నవారికి పుణ్యం లభిస్తుందని ఈరోజు వైకుంఠ ఏకాదశి పవళింపు సేవ తీర్థ ప్రసాదం వచ్చిన ప్రతి భక్తులకు ప్రసాదం ఇవ్వటం జరుగుతుంది ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా బోధన్ లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి 4 వేలకు పైచిలుకు భక్తులు వచ్చి పూజా కార్యక్రమంలో పిల్లలు పెద్దలు ఈరోజు వెంకటేశ్వర స్వామి ఆలయానికి నేను సంచులు తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టడం అలాగే స్వామివారిని మొ క్కుకొని వెళ్లడం జరిగింది. భక్తులు వేల సంఖ్యలో రావడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమానికి. ఆలయ కమిటీ చైర్మన్ రవి కిరణ్ వెంకటేశ్వరరావు మురళి హనుమాన్లు హనుమంత్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోధన్ సాలూరమండల రహదారిపై ఇసుక ట్రాక్టర్ల ఆపి డ్రైవర్ లైసెన్స్ ల ను చెక్ చేస్తున బోధన్ పోలీసులు



తెలంగాణ పత్రిక బోధర్ మండలం. డిసెంబర్ 30.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలానికి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆఫీ డ్రైవర్ లైసెన్లను. మరియు ట్రాక్టర్ల ఫిట్నెస్లను ట్రాక్టర్లు యొక్క పేపర్ చెక్ చేస్తూ వాహనాలను పంపుతున్నారు సరైన లైసెన్సులు పేపర్లు లేకపోతే అట్టి వాహనాన్ని కీ ఫైన్ వేయడం లేదా పోలీస్ స్టేషన్కు తరలించడం చేస్తున్నారు ప్రతిరోజు 100.ఇసుక ట్రాక్టర్లు రావడం మరి అలాగే యు క్సిడెంట్ జరగడం వలన పోలీసులు సాలూరు మండలం ఇసుక ట్రాక్టర్లను ప్రతిరోజు చెక్ చేస్తున్నారు. జి ల్లా సిపి ఆదేశాల మేరకు ఏ టువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పోలీసులు నిత్యం వాహనాల తనిఖీ చేస్తున్నారు. వాహనాల తనిఖీలో. బోధన్ రూరల్ ఎస్ ఐ మచ్చందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో. ఇసుక ట్రాక్టర్లను చెక్ చేస్తున్న బోధన్ పోలీసులు

## ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటే శుభ ఫలితాలు కలుగుతాయి

పరకాల/గీసుకొండ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం రోజు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ఉత్తర ద్వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమచారి మాట్లాడుతూ స్వయంభు వెలసినటువంటి ఈ దేవాలయంలో ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటే శుభ ఫలితాలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్ చారి, రాజు చారి ,కమిటీ అధ్యక్షులు బొమ్మినేని నారాయణరెడ్డి, నూతన సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు.

-ముక్కోటి ఏకాదశి సందర్భంగా తనిఖీలు

-ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దు

కోదాడ: డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక)



ముక్కోటి ఏకాదశి పర్వదినం రాబోయే నూతన సంవత్సర వేడుకల డిసెంబర్ 31 నేపథ్యంలో కోదాడ పోలీసులు పట్టణంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో బాంబ్ స్క్వాడ్ బృందం పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించింది. స్థానిక బస్టాండ్, కూరగాయల మార్కెట్, ప్రధాన దేవాలయాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ సోదాలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి. సర్పంచ్ వేమూరి సత్యనారాయణ.



కోదాడ : డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక)

మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ కోదండరామ స్వామి దేవాలయం లో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటలకే పోటెత్తారు. అదేవిధంగా ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ గోదాదేవి శ్రీకృష్ణ ల సంక్రాంతికి. జరిగే శాశ్వత కళ్యాణానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ 10116 రూపాయలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులకు అంద చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన తో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని గ్రామంలో ధనుర్మాసంలో 30 రోజులు తెల్లవారుజామున స్వామివారికి ఐదు గంటలకే నైవేద్య కార్యక్రమం ప్రతిరోజు మూడు ప్రసాదాలను అందించడం ఒక ప్రత్యేకత అని.గత 14 సంవత్సరాలుగా దేవాలయం ప్రధాన అర్చకులు సంక్రాంతికి శ్రీ గోదాదేవి శ్రీకృష్ణుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా జరపడం విశేషమని అలాగే మిగిలిన వారికి కూడా ఆ కళ్యాణంలో భాగస్వామ్యం కల్పించాలని. శాశ్వత కళ్యాణదాతలుగా ఇప్పటికే సుమారుగా 80 జంటలకు అవకాశం ఇచ్చారని అలాగే భక్తులు శాశ్వత కళ్యాణ దాతలుగా ముందుకు వచ్చేవారు ఆలయ ప్రధాన అర్చకులు వారిని సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రధాన అర్చకులు. శేషాచార్యుల పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ శాలువతో సన్మానించి పుష్ప గుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు లేకున్నా ఎలాంటి ఆదాయ వనరులు లేకున్నా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని ఈ పురాతన దేవాలయానికి పూర్వ వైభవం తేవాలని తన శక్తి వంచన లేకుండా గడచిన 38 సంవత్సరాలుగా తను చేస్తున్న కృషిని సత్యనారాయణ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి పురాతన దేవాలయాలకు నిధులు కేటాయించి. అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు. ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు . ఇంకా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులతో పాటు గ్రామంలో ఉన్న యువకులు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ శంషాబాద్ మండల నిర్మాణా మహాసభ కొసం సమావేశం.

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) శంషాబాద్ మండల మహాసభ ఏర్పాటు చేయాలనీ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఖ. శివ కుమార్, విద్యార్థులతో మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర కలిగివుందని. స్వాతంత్ర్యం రాకముందే ఉత్తర ప్రదేశ్లోని లక్నో నగరంలో 1936 ఆగస్టు 12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి.బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపి,భారత దేశ స్వతంత్రం కొసం సంఘానికి సంబంధించిన ఎంతో మంది యువకులు దేశం కోసం బలిదానం అయ్యారని. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యావిధాన అమలు కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్షిప్, మంజూరు కై మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు చేస్తూ. విద్యార్థుల సమస్యల పట్ల దూసుకుపోతు. "చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు.." అనే నినాదాలతో విద్యార్థులకు అండగా వుంటూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమ పోరాటాలు కొనసాగిస్తూ సమస్యల సాధన కోసం విశేషంగా కృషిచేసిన ఘనత ఏఐఎస్ఎఫ్కే ఉందని. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో విద్యకు ఎక్కువ నిధులను కేటాయించి, విద్య సామాన్యులకు అందుబాటులో వుండే విదంగా చేస్తూ ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ఎఐటియుసి పార్టీ కరదర్శి నర్రా గిరి,రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అన్నెపు ప్రభు, మరియు ఖఐంట కార్యకర్తలు అమీర్, శివ, చందు, అన్వేష్, వర్షిత, ప్రవీణా, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కొర్ర రవి నాయక్

-బోధన్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 30.

కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండా గ్రామంలో బోధన్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొర్ర రవి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో చేపడుతున్న ఉచిత కంటి శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 68 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 68 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 18 మందికి మోతి బిందు ఉన్నట్లుగా



కంటి వైద్యులు సతీష్ కుమార్ తెలిపారు. ఈ శిబిరం నిర్వహించినప్పుడు మోతి బిందు ఆపరేషన్ ఉన్నవారు అంబులెన్స్ లో తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందని క్యాంప్ ఇన్చార్జి హనుమంతరావు తెలిపారు.కంటిలోని అమర్చే లెన్స్ కు సంబంధించిన రూపాయలను మాత్రమే తీసుకోవడం జరుగుతుందని గ్రామస్తులకు తెలిపారు. పేషెంట్ కు ఆపరేషన్ థియేటర్లో వాడే మందులన్నీ ఆసుపత్రికి వారు ఉచితంగా అందజేస్తారని అన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని కోపరేటివ్ బ్యాంక్ ముందర ప్రెస్ క్లబ్ కార్యాలయం పక్కన లైన్స్ క్లబ్ కోటగిరి ఆఫీసు నందు ప్రతి బుధవారం నాడు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోర్ర రవి నాయక్ సేవాలల్ సేన జిల్లా మండల అధ్యక్షులు కోలా సీతారాం నాయక్ వడిత్య తారా సింగ్ మార్చి ఎంపీటీసీ కోల పకిరా నాయక్ గ్రామ పెద్దలు కొర్ర విట్టల్ గుగులోత్ ఫుల్ సింగ్ వడిత్య తావుర్య మూడ్ ఫకిరా వడిత్య రూప్ సింగ్ కంటి వైద్యులు డాక్టర్ సతీష్ కుమార్ కంటి వైద్య శిబిరం నిర్వాకులు హనుమంతరావు పటేల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

-సీఐ విశ్వేశ్వర్

పరకాల/గీసుకొండ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని అతి పురాతనమైనటువంటి స్వయంభు వెలిసినటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మంగళవారం రోజు ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా గీసుకొండ సిఐ విశ్వేశ్వర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి దేవుడు అంటే మా ఇంటి ఇలవేల్పు అని స్వామిని కొలిస్తే మంచి శుభ ఫలితాలు జరుగుతాయని అన్నారు. అలాగే ముక్కోటి వైకుంఠ ఏకాదశి చరిత్ర ప్రకారం, ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు మూడు



కోట్ల దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడని, అందుకే దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చిందని, వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసం ఉండి, విష్ణువును పూజిస్తే మోక్షం లభిస్తుందని, వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం తెరుస్తారని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. చరిత్ర, ప్రాముఖ్యత ముక్కోటి దేవతల రాక: విష్ణువు తనతో పాటు మూడు కోట్ల దేవతలను తీసుకువస్తాడని, అందుకే ఇది మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకుందని ఉన్నారు, ఉత్తర ద్వార దర్శనం: ఈ రోజున విష్ణు ఆలయాల్లో ఉత్తర ద్వారం తెరుస్తారు, ఇది స్వర్గ ద్వారంగా భావిస్తారు, దీని ద్వారా వెళ్ళిన వారికి మోక్షం కలుగుతుందని అమృతం, హాలాహలం పుట్టాయని పురాణాలు పేర్కొంటున్నాయని. మోక్ష ప్రాప్తి: ఈ ఏకాదశి నాడు ఉపవాసం, పూజలు చేయడం ద్వారా భక్తులు జనన మరణ చక్రం నుంచి విముక్తి పొంది వైకుంఠానికి చేరుకుంటారని అందుకే దీనిని భక్తితో జరుపుకుంటారని తెలిపారు...

## ఖగోళ ప్రాముఖ్యత లేని జనవరి 01

పరకాల గీసుకొండ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

డిసెంబర్ 31 రోజున అందరికీ ఎక్కడ లేని హడావుడి.. ఎందుకంటే న్యూ ఇయర్ అట... అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరం మొదలవుతుందని సంబరాలు చేసుకుంటారు.. మీరంతా సంబరాలు చేసుకుంటే ఎలాంటి అభ్యంతరాలు లేవు.. కానీ మనం సమగ్రమైన భారత కాలమానాన్ని మరచిపోయి, అర్థంలేని గ్రెగోరియన్ (ఆంగ్ల) క్యాలండర్ ను అనుసరిస్తున్నాం అని గమనించాలి.భారతీయ కాలమానం ప్రకృతికి చాలా దగ్గరగా ఉంటుంది.. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకృతికి విరుద్ధం..
ఎలాగో గమనించండి. భారతీయ కాలమానం ప్రకారం సూర్యోదయంతో దినం మొదలవుతుంది....మనకు ఒక రోజు అంటే ఇవాళ తెల్లవారుఝాము నుండి మరునాటి తెల్లవారు వరకూ.. కానీ గ్రెగోరియన్ క్యాలెండర్ మాత్రం అర్ధరాత్రి పూట దినం మొదలవుతుంది.. అది తిరిగి అర్ధరాత్రి వరకూ కొనసాగుతుంది.
సృష్టిలో ఏ ప్రాణి అయినా తెల్లవారు ఝామునే నిద్ర లేస్తుంది....మనుషులంతా ఉదయాన్నే నిద్ర లేచి దైనందిన కార్యక్రమాలకు సిద్ధమవుతాం....
పక్షుల కిలకిలరావాలు సుమధురంగా వినిపించేది... తోటల్లో పూవులు వికసిస్తాయి.. ఆవులు, దూడలకు పాలను ఇస్తాయి...మరి ఈ



చర్యలన్నీ అర్ధరాత్రి జరగడం మీరెప్పుడైనా చూశారా? ప్రకృతి నియమాల ప్రకారం సాగే ఈ చర్యలు గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అర్ధరాత్రి పూట జరగడం మీరు ఎక్కడైనా చూశారా?
మనం ఆలయాల్లో సుప్రభాత ప్రార్ధనలు తెల్లవారునే ఎందుకు చేస్తాం? అర్ధరాత్రి ఎందుకు చేయం....మన పండుగలు భారతీయ కాలమానం ప్రకారమే జరుపుకుంటున్నం.. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఎప్పుడైనా జరుపుకుంటున్నామా...?
భారతీయ సాంప్రదాయం ప్రకారం ఉగాదితో నూతన సంవత్సరం ఆరంభం అవుతుంది.. సూర్యమానమైనా, చంద్రమానమైనా గ్రహాల గమనం, ప్రకృతి ధర్మాల ప్రకారం మన కాలమానం రూపుదిద్దుకుంది..
జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం అని చెప్పడానికి సరైన ప్రమాణాలు లేవు..రోమన్లు, గ్రీకులు పాటించే గ్రెగోరియర్ క్యాలెండర్ కాలగమనంలో అనేక మార్పులకులోనైంది....యూరోప్ దేశాల వలస పాలన ద్వారా ప్రపంచ దేశాలన్నిటిపైనా బలవంతాన రుద్దబడింది....ఆంగ్లేయుల ద్వారా మన దేశానికి ఈ సాంప్రదాయం దాపురించింది.
నిజానికి స్పష్టమైన కాలగణన ఉన్నభారతీయ కాలమానమే ప్రపంచానికి ఆదర్శం....
గ్రెగేరియన్ క్యాలెండర్ లో ఎన్నో లోపాలు కనిపిస్తాయి....
మనం నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాల్సింది ఉగాది రోజునే....
జనవరి 1వ తేదీన జరుపుకోవాలని నియమం ఏమీ లేదు....
ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా గ్రెగోరియన్ క్యాలెండర్ ను అనుసరిస్తున్నాయి....
దీన్ని మనం క్యాలెండర్ మార్పుగానే గుర్తించాలి..... జై జవాన్ ...జై కిసాన్
ఆంగ్ల సంత్సరం వద్దు...తెలుగు సంవత్సరం ముద్దు......

ఇట్టు సాయిలి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

## దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉంది

-ప్రజ ఉద్యమానికి సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది

-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలి. ప్రభాకర్

వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి బిల్లులో చేసిన మార్పులపై జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి. ప్రభాకర్ అగ్రహారం వ్యక్తం చేశారు

**గత ప్రభుత్వం తప్పిదం వల్ల**

గ్రామీణ ప్రాంతాలో పనులు దొరకక గ్రామాల నుండి ప్రజలు యువకులు బస్తీలకు వలసలు వెళుతూ ఉంటే అప్పుడు యూపీఏ చైర్పర్సన్ సోనియా



గాంధీ కాంగ్రెస్లో ఉండబడే మేధావి వర్గం ఆలోచన చేసి ఒక సుదీర్ఘమైన నిర్ణయం తీసుకున్నారు అదే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి వలసలు అరికట్టి పేద బీద ప్రజలందరికీ ఒక వజ్రం లాంటి పథకాన్ని ఇచ్చినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి దేశ అభివృద్ధి నిర్మాణంలో మహోన్నత కార్యక్రమాలతో దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్లిందని తెలిపారు బిజెపి ప్రభుత్వం గాంధీ నెహ్రూ ఇందిరా గాంధీ చరిష్మా పేరు కూడా లేకుండా చేయాలని చూస్తుంది దీనికి కాంగ్రెస్ శ్రేణులందరం ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు.

# మా గోడు ప్రభుత్వానికి పట్టదా

**-విలేకరుల సమావేశంలో తమ గోడును వినిపించిన తాజా మాజీ సర్పంచులు..........**

**-రాబోయే 15 ఫైనాన్స్ నుండి పెండింగ్లో ఉన్న ప్రతి గ్రామపంచాయతీ బిల్లులను విడుదల చేయాలి........**

**నర్సంపేట/నెక్కొండ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక**





తాజా మాజీ సర్పంచ్ పెండింగుల బిల్లులపై మంగళవారం రోజు మీడియా సమావేశం ఏర్పాటు మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొనడం జరిగినది. గత 2019 సంవత్సరం నుండి గ్రామాలలో చేసిన పలు అభివృద్ధి పనులు బిల్లులు రాక నాన్న అవస్థలు పడుతున్న మాజీ సర్పంచ్లు ఈరోజు వారి యొక్క గోడును విడిపించారు అధికారం ఎవరిది ఉన్న పనులు చేపించే బాధ్యత కలెక్టర్ & కింది స్థాయి అధికారులు డిపిఓ .డిఎల్పిఓ. ఎంపీడీవో. సంబంధిత అధికారులు చెప్పిన విధంగా గత ప్రభుత్వంలో పల్లె ప్రగతి మొదలుకొని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీలు వైకుంఠధామాలు డంపింగ్ యార్డ్ రైతు వేదికలు మన ఊరు మనబడి బతుకమ్మ ప్రాంగణం ఏర్పాట్లు పారిశుద్ధ నిర్వహణలో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్ లేదా ఇతర చిన్న వాహనాలు ఇలా అనేకమైన వాటికి అప్పులు తెచ్చి పనులు చేయించినారు, ఇనాటికి బిల్లులు రాక నాన్న ఇబ్బందులు పడుతున్నామని తాజా మాజీ సర్పంచులు వారి యొక్క గోడును వినిపించారు, ప్రతి గ్రామంలో సుమారు 12 లక్షల నుండి 30 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉన్నది మండలంలో సుమారుగా నాలుగు కోట్లకు పైగా బిల్లులు రావాల్సి ఉన్నది కావున ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా రావలసిన బిల్లులను ఇవ్వవలసిందిగా కోరడమైనది ప్రస్తుతం రాబోయే 15 ఫైనాన్స్ నుండి పెండింగ్లో ఉన్న ప్రతి గ్రామపంచాయతీ బిల్లులను తప్పకుండా విడుదల చేయాలని కోరడమైనది దీనికి ప్రస్తుతం మొన్న జరిగిన నూతన పాలకవర్గం కూడా అన్ని విధాల సహకరిస్తారని ఆశిస్తున్నాము మేము మీకంటే ముందు గ్రామంలో చేసిన పనులకు రికార్డు అయిన వాటికి తప్పకుండా చూసి నూతన పాలకవర్గం పాత బకాయి బిల్లులను ఇచ్చే విధంగా సహకరిస్తారని కోరుకుంటున్నాము అన్నారు ఏ పాలకవర్గమైన గాని పార్టీలకతీతంగా సహకరించాలని కోరడమైనది తమకు రావలసిన బిల్లులను ప్రభుత్వం దృష్టికి ఎప్పుడు తీసుకువెళ్లామన్న పోలీసులను అడ్డుపెట్టుకొని ముందుకు పోనివ్వడం లేదని అన్నారు విలేకర్ల సమావేశం అనంతరం సంబంధిత నెక్కొండ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి అక్కడ కూడా సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ బిల్లులపై ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగినది ఇప్పుడు వచ్చే 15 ఫైనాన్స్ నుండి పాత పెండింగ్ బిల్లులను ఇప్పించాలని ఎంపీడీవో కి సర్పంచ్ ల సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఇలా జరగని ఎడల న్యాయస్థానాలను కూడా సంప్రదించ వలసి వస్తుందని మాజీ సర్పంచులు మాట్లాడడం జరిగినది యొక్క కార్యక్రమంనకు సంఘీభావంగా మాజీ ఎంపీపీ గట్టిక అజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ తాటిపల్లి శివకుమార్ కారంగుల సురేష్ మాజీ సర్పంచులు మాదాసు రవి ఆలకుంట్ల నరేందర్ గాడుదుల కుమార్ బానోతు స్వరూప రవి లింగాల విజయ వెంకన్న శైలజ ప్రభాకర్ ఆంగోత్ భీమ్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దు

**-జిల్లాలో అందుబాటులో ఉన్న యాసంగి అవసరాలకు సరిపడ యూరియా నిల్వలు......**

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక**



జిల్లాలో యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యూరియా ఎరువుల పంపిణీపై నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాసంగి 2025- 26 సంవత్సరం లో జిల్లావ్యాప్తంగా, అన్ని పంటలు కలిపి 1,12,345 ఎకరాలు నేటి వరకు సాగులో ఉన్నాయని. గత యాసంగిలో ఇప్పటికే 12,543 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ యాసంగిలో ఇప్పటివరకు 14375 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో డీలర్ల షాపులలో 434 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మార్క్ఫెడ్, వరంగల్ జిల్లాలో 5700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం 1,65,000 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు ఉన్నాయని, రైతులకు అవసరమున్న మేరకు, పంట దశలకు అనుకూలంగా, పంటల విస్తీర్ణం వారిగా నిరంతరముగా ఎలాంటి కొరత లేకుండా యూరియా సరఫరా చేయబడునని అన్నారు. రైతుల కొరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి, అన్ని యూరియా విక్రయ కేంద్రాలు, షాపులు తెరిచి ఉంటాయని, అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు... కాంగ్రెస్ నినాదం ఉత్తదేనా..!?

**- తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు అనే నినాదంపై ఎద్దేవా..!**

**- మీ నిర్లక్ష్యంతో రైతుల కొత్త ఆయకట్టుకు ముందుకు సాగడం లేదు.**

**- రెండేళ్ల నుండి భూసేకరణకు నిధులు కేటాయించక పోవడంతో కాలువల పని ఆగిపోయింది**

**- కొత్త ఆయకట్టు, కాలువ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు.**

**- కాలువల నిర్మాణం చేపట్టడానికి భూసేకరణ కోసం రూ.30కోట్లు కేటాయించాలి.**

**- రైతుల పక్షాన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):**



మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నినాదం ప్రకారం "తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు" అనే మీ మాట ఉత్తదేనా ఉత్తమ్ కుమార్ రెడ్డి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఏద్దేవా చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నపూర్ణ, రంగనాయకసాగర్, శ్రీకొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లపై గత రెండేళ్లుగా మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తున్నదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మంగళవారం రాష్ట్ర నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. 2020 సం వత్సరం నుండి 2023 వరకు ఈ రిజర్వాయర్ల ద్వారా ప్రధాన మరియు డిస్ట్రిబ్యూటరీ కాలువలు పూర్తిచేసి సిద్దిపేట జిల్లాలో సుమారు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించుకోవడం జరిగిందని ప్రతీ యాసంగిలోనూ కాలువల ద్వారా చెరువులు, కుంటలు, వాగులు, చెక్ డ్యాములు మరియు నేరుగా ఆయకట్టు ద్వారా నీళ్లు అందించి రైతులకు ఎంతో మేలు చేశామని లేఖ ద్వారా మంత్రికి తెలిపారు. దీని ఫలితంగా పంట దిగుబడి సైతం భారీగా పెరిగిందని. కానీ 2023 తర్వాత ఈ రిజర్వాయర్లను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆవేదన చెందారు. ఒక్క గజం కాలువ తవ్వ లేదన్నారు. మైనర్, సబ్ మైనర్ కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టాల్సి ఉందని ఈ విషయంపై మీకు పలుమార్లు లేఖల రూపంలో, ఫోన్ల ద్వారా, వ్యక్తిగతంగానూ కలిసి వివరించానని లేఖలో పేర్కొన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వ నినాదం ప్రకారం "తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు" అనే మీ మాట ఉత్తదేనా ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఏద్దేవా చేశారు. తక్కువ ఖర్చు ఎక్కువ సాగు అనే పదం సిద్దిపేట జిల్లాలో సాధ్యమవుతుందని లేఖ ద్వారా చెప్పారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా అన్నపూర్ణ(అంతగిరి) రిజర్వాయర్ ప్యాకేజ్-10కి సంబంధించి రూ.15కోట్లు, రంగనాయకసాగర్ (ప్యాకేజీ-11) కొరకు రూ.15 కోట్లు కేటాయించగలరని కోరుతున్నాను. ఈ 30కోట్ల రూపాయలతో భూసేకరణ పూర్తయితే అదనంగా లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు పెరుగుతుందని మీకు సూచిస్తున్నాను. మీ నిర్లక్ష్యం వలన కొత్త ఆయకట్టు ముందు కు సాగడం లేదని మీ నిర్ణయం కోసం వేలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు.వెంటనే కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టెందుకు రూ. 30 కోట్ల నిధులు మంజురు చేయాలని రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు.




## శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 30, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముందస్తుగా నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మరో రెండు రోజుల్లో 2026 నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభం కానున్న నేపథ్యంలో ఆయన నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అయితే డిసెంబర్ 31 రాత్రి సమయంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రహదారులపై అల్లరి, అనవసర గొడవలు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. అలాగే అధిక శబ్దంతో సంగీతం వినిపించడం, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, నూతన సంవత్సరం సందర్భంగా పోలీసులు చేపడుతున్న భద్రతా చర్యలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో, సంతోషంగా కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తేనే వేడుకలకు నిజమైన అర్థం ఉంటుందని ఆయన అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి నూతన ఆంగ్ల సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేస్తూ, రానున్న సంవత్సరం అందరికీ ఆరోగ్యం, సుఖశాంతులు, అభివృద్ధిని తీసుకురావాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకాంక్షించారు.

## AISF శంషాబాద్ మండల నిర్మాణా మహాసభ కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.



**డిసెంబర్ 30, తెలంగాణ పత్రిక.**

ఈ రోజు శంషాబాద్ మండల కేంద్రంలో CPI పార్టీ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF) శంషాబాద్ మండల మహాసభ ఏర్పాటు చేయాలనీ AISF రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఖ. శివ కుమార్, విద్యార్థులతో మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర కలిగివుందని. స్వాతంత్ర్యం రాకముందే ఉత్తర ప్రదేశ్లోని లక్నో నగరంలో 1936 ఆగస్టు 12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి.బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపి,భారత దేశ స్వతంత్రం కొసం సంఘానికి సంబంధించిన ఎంతో మంది యువకులు దేశం కోసం బలిదానం అయ్యారని. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యావిధాన అమలు కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్షిప్, మంజూరు కై మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు చేస్తూ. విద్యార్థుల సమస్యల పట్ల దూసుకుపోతు. "చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు.." అనే నినాదాలతో విద్యార్థులకు అండగా వుంటూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమ పోరాటాలు కొనసాగిస్తూ సమస్యల సాధన కోసం విశేషంగా కృషిచేసిన ఘనత ఏఐఎస్ఎఫ్కే ఉందని. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో విద్యకు ఎక్కువ నిధులను కేటాయించి, విద్య సామాన్యులకు అందుబాటులో వుండే విదంగా చేస్తూ ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ఏఐటీయూసీ పార్టీ కరదర్శి నర్రా గిరి,రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అన్నెపు ప్రభు, మరియు ఖఅంట కార్యకర్తలు అమీర్, శివ, చందు, అన్వేష్, వర్షిత, ప్రవీణా, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## వెల్దుర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



వెల్దుర్తి మండల ప్రతినిధి,డిసెంబర్,30 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు కుంకుమార్చనలు వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గిరీశ్వర శర్మ కృష్ణమూర్తి గుప్తా శ్రీనివాస్ గుప్తా రమేష్ గుప్తా అశోక్ గౌడ్ వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ మరియు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజల్లో కొలన్ హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30:

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, గోవింద రాజా స్వామి ఆలయాలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిల్లి ఆంజనేయులు, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, కళ్యాణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, గోగికర్ కరణ్, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనుల ప్రారంభం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని హెచ్.ఏ.ఎల్ కాలనీలో ఉన్న శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షిణ మార్గం, దేవాలయ గుట్టపైకి మెట్ల దారి, కళ్యాణ మండపానికి ఛానల్ గేట్లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశైలం గౌడ్ ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఇంద్రసేన గుప్తా, ఉపాధ్యక్షులు ఎన్. శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి ఆర్. యాదగిరి, కోశాధికారి ఈ. సురేష్, కార్యదర్శి నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రవీందర్ గౌడ్, టీవీ శ్రీను, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సిహెచ్. బుచ్చి రెడ్డి, అంజి యాదవ్, గోవర్ధన్ రెడ్డి, ఐ.యం. సాగర్, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, కూన రాఘవేంద్ర గౌడ్, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, గౌడ్ శెట్టి శివ ఈశ్వరరావు, షాకీర్, వెంకట్, నర్సింగరావు, మురళి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతులకు లాభసాటి గా స్వరాజ్ 969ఎఫ్ఇ-70 హెచ్ పి 4 వీల్ క్రీపర్ గేర్ ట్రాక్టర్

తెలంగాణ పత్రిక, దమ్మపేట (డిసెంబర్ 30)




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని మందలపల్లిలో గల స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ శ్రీరామ అగ్రో సర్వీసెస్ వారు రైతు సోదరులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్స మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్వరాజ్ ట్రాక్టర్ షోరూం దమ్మపేట బ్రాంచ్ నుండి 969ఎఫ్ఇ- 70 హెచ్ పీ 4 వీల్ క్రీపర్ గేర్ ట్రాక్టర్ ని పాలడుగుల రమేష్ అశ్వారావుపేట వారికీ మొదటగా డెలివరీ ఇవ్వటం జరిగింది. ఈ ట్రాక్టర్ పామాయిల్ తోటలలో మల్చర్ తో ఎక్కువగా ఉపయోగపడుతుందని రైతులు చెప్పటం జరిగింది.ఈ ట్రాక్టర్ వలన రైతులకు లాభసాటిగా ఉంటుంది. స్వరాజ్ కంపెనీ వారు ఆధునిక టెక్నాలజీతో ముందుకు వస్తున్నారని, రైతులకు అతి తక్కువ ఖర్చుతో అధిక లాభం సంపాదించి పెట్టడం లో స్వరాజ్ ట్రాక్టర్ మొదట స్థానంలో ఉన్నదని మరియు స్వరాజ్ కంపెనీ వారు ప్రతి ట్రాక్టర్ పై 6000 గంటలు లేదా 6 సంవత్సరాల వరకు వారంటీ వర్తిస్తుందని అలాగే రోడ్ మైలేజ్ లో ఇతర కంపెనీ ట్రాక్టర్ల కంటే స్వరాజ్ దీటైన ట్రాక్టర్ గా గట్టి పోటీ ఇస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ షోరూం యజమాని రమేష్, కంపెనీ టీ.ఎం కృష్ణ కాంత్, మహీంద్రా ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ నరేష్ , షోరూం జి.ఎం కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ గోపాల కృష్ణ,కంపెనీ ఎఫ్.ఓ శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30:



నూతన సంవత్సరం వేడుకలు జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ప్రశాంతంగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని, నిఘా భద్రతను పెంచాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సీఐ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రెండు రోజులపాటు బెల్ట్ షాప్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ నడవకుండా కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్టాప్, స్మశాన వాటికలు, ఈ-సేవ కేంద్రాలు, హెచ్ఎంటి స్మశాన వాటిక, రింగ్ బస్తి చౌరస్తా, ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు, దేవాలయ మెట్లు, హెచ్ఎంటి ఖాళీ స్థలాలు, రాజీవ్ గృహకల్ప ఖాళీ ప్రదేశాలు, గుట్ట చౌరస్తా తదితర ప్రాంతాల్లో నిత్యం పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో అవసరమైతే పత్రిక ప్రకటన విడుదల చేయాలని కూడా వారు కోరారు. దీనికి స్పందించిన సీఐ వెంకటేష్ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తమ వంతు బాధ్యతగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయా బస్తులు మరియు బెల్ట్ షాప్‌ల వివరాలు నమోదు చేసి, ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్‌తో పాటు సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, కోశాధికారి సదానంద్, జర్నలిస్టు రామస్వామి, సిపిఐ నాయకులు సాయిలు, కే. వెంకటేష్, శ్రీనివాస్ చారి, రాధాకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, కుమారస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు గా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి హైదరాబాద్ లో మంగళవారం రోజు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూతన సర్పంచ్‌ల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,రాష్ట్రంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఏకాభిప్రాయంతో ఆయనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సౌదని భూమన్న యాదవ్ నియామక పత్రం అందించారు, అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్రంలోని అన్ని గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా సర్పంచుల ందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. గ్రామాల మధ్య సమన్వయం పెంచి, స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచుల సంఘం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యం గా తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధుల కేటాయింపులు, అభివృద్ధి పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు సర్పంచులందరితో కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా సర్పంచులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా సర్పంచుల సంఘాన్ని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆశాదీప్ రెడ్డి స్పష్టం చేశారు.

## యూరియా కోసం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగవద్దు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు.... జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డిడిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....





జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని , రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో రబీ సీజన్లో యూరియా నిల్వలు, పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో యూరియా నిల్వలు, పంపిణీ పరిస్థితిని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు యూరియా కొరత ఏర్పడకుండా అవసరమైన మేరకు సమయానికి సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం 4852 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో వున్నాయని, జరుగుతున్న పంపిణీపై సమగ్రంగా పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్ల సమన్వయంతో యూరియా సరఫరా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోజిల్లా నుండి వ్యవసాయశాఖ అధికారులు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పాదయాత్రను జయప్రదం చేయాలి

- టీఎస్ జేఏ అధ్యక్షులు - కందుకూరి యాదగిరి

తెలంగాణ పత్రిక డిసెంబర్ 30 సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్క ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూతెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టాజీూ) ఆధ్వర్యంలో జనవరి 5 తారీకు సూర్యాపేట జిల్లా కేంద్రం కోర్టు భవనము నుండి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు నిలువ నీడ లేకపోవడం విచారకరం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.తమ పాదయాత్రకు మద్దతు తెలపాల్సిందిగా ఇతర జర్నలిస్టు యూనియన్ లను కోరారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు యూనియన్లకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశ గాని వెంకట్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గం నాయకులు తాప్సి అనిల్, అసోసియేషన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 30:(తెలంగాణ పత్రిక)

ఈ రోజు వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని మల్లంపేటలో హరి హర క్షేత్రంలో కొలువైన శ్రీ సీతా రామ చంద్రస్వామి లక్ష్మణ సహిత హనుమాన్, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, హనుమాన్, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి మరియు నవగ్రహ దేవత మూర్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు శివ శ్రీ శివ శాస్త్రి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శివ శ్రీ మదుపతి ప్రభులింగం, మణికంఠ స్వామి విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం 5 గం//లకు ప్రథమంగా మహా గణపతి పూజ పంచామృత అభిషేకం అలంకరణ చేసి ప్రధాన మూర్తులైన శ్రీ సీతారామ లక్ష్మణ సహిత హనుమాన్, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వార్లకు రుద్ర పురుషసూక్త, శ్రీ సూక్త విధానేన పంచామృత, ఫలోదక, హరిద్రా, కుంకుమ అభిషేకం నిర్వహించి అలంకరణ చేసి ఆంజనేయ స్వామి వారికి చందన సమర్పణ చేసి మహా నైవేద్యం సమర్పించి మహా



మంగళ హారతి ఇవ్వడం జరిగింది. తరువాత ఉత్తర ద్వార పాలక పూజ అనంతరం స్వామి వారిని ఉత్తర ద్వారంగుండా భక్తులు దర్శించుకున్నారు. తరువాత సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల మాజీ మండల అధ్యక్షులు చందన ప్రశాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పుట్టి పద్మ రమేష్, గ్రామ పెద్దలు బాపురెడ్డి, మోహన్ రెడ్డి, రాంరెడ్డి, లచ్చిరెడ్డి,



చంద్రయ్య, లక్ష్మగౌడ్, చెన్నగౌడ్,కృష్ణమూర్తి, కందిపల్లి సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు దుర్గపతి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)

కల్వకుర్తి నియోజకవర్గం లోని మాడుగుల మండల కేంద్రంలో గత తొమ్మిది రోజుల నుండి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం రోజున ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. శంకర నేత్రాలయ చెన్నై వారిచే ఏర్పాటు చేసిన సుంగిరెడ్డి సొంత డబ్బులతో నాలుగవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాడుగుల మండలంలో ఏర్పాటు చేయడం జరిగింది ఇప్పటికీ ఈ కల్వకుర్తి నియోజకవర్గంలో పదివేల మందికి ఉచితంగా అద్దాల పంపిణీ చేసినట్టు సభ్యులు తెలిపారు. మాడుగుల క్యాంపులో 5,500 మందికి పైగా శిబిరానికి హాజరవ్వగా,3,800 మందికిపైగా ఉచిత కంటి పరీక్షల నిర్వహించగా 2,600 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశామని, 143 మంది కంటి శుక్లాల శస్త్ర చికిత్స చేయడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ముగింపు వేడుకకు హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంలో బాగంగా మేము నియోజకవర్గ వ్యాప్తంగా మూడు ఉచిత ఐ క్యాంప్ లు పూర్తి



చేసుకొని,నాల్గవ క్యాంప్ మాడుగులలో గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో సౌకర్యవంతంగా ఏర్పాటు చేసి,అవసరమైన వారికి కంటి అద్దాలు మరియు ఖర్చుతో కూడుకున్న కంటి ఆపరేషన్లు ఉచితంగా అందించి,వారికి నిరుపేదలకు కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ వారికి భరోసానివ్వడమే ధ్యేయంగా ముందుకు సాగామని, ఇప్పటి వరకు నియోజక వర్గ వ్యాప్తంగా 568 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశామని,10వేల మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల, పంపిణీ చేశామని,ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్న మాడుగుల మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రతి వ్యక్తికీ దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని మా ఈ ప్రయత్నం విజయవంతం అయ్యిందని భావిస్తూ,మా సేవలు ఇలాగే కొనసాగుతాయని ప్రతి పేదవాడికి వైద్యం



అనేది భారం కావొద్దని అందుకు తగ్గట్టుగా మేము మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామని తెలియజేశారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని మాడుగుల మండలంలో ఏర్పాటు చేసి మా కంటి సమస్యలను తీర్చి,మాకు చూపును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ,మాకు పెద్ద కొడుకుల అన్ని తానై వారి ఆపరేషన్లు చేయించాడని జీవితాంతం సుంకిరెడ్డి సేవను మరువబోమని,వారికి ఎల్లపుడు తోడుగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి & సుంకిరెడ్డి సుభాషిణి గార్లతో పాటుశంకర నేత్రాలయ వైద్యులు డా. ఆర్తీ రాజ్ కుమార్ గారు మరియు రాజీవ్ కుమార్ గారు ఇంచార్జ్ బాను ప్రకాష్ రెడ్డి మరియు ఐక్యత మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి, సబ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువుల రక్షణకై 'జన్నారం' నిప్పుకణిక: భారీ ర్యాలీతో దద్దరిల్లిన వీధులు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 30:

సరిహద్దు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల పై సాగుతున్న దమనకాండకు వ్యతిరేకంగా జన్నారం మండల కేంద్రం నిరసన జ్వాలలతో ఉప్పొంగింది."మానవత్వం మంటగలుస్తుంటే మౌనం వద్దు.. హిందూ సమాజం రక్షణే మన ధ్యేయం" అనే నినాదంతో జన్నారంలోని హిందూ సంఘాలు, యువత మరియు ప్రజలు ఏకతాటిపైకి వచ్చి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాషాయమయమైన జన్నారం వీధులు

స్థానిక బస్టాండ్ ఆవరణ నుండి ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ జన్నారం పురవీధులను కాషాయమయం చేసింది. వందలాది మంది యువకులు చేతుల్లో కాషాయ జెండాలు ధరించి, 'జై శ్రీరామ్' నినాదాలతో పరిసరాలను మారుమోగించారు. బంగ్లాదేశ్‌లో హిందూ మహిళలపై జరుగుతున్న అకృత్యాలను, దేవాలయాల ధ్వంసాన్ని నిరసిస్తూ "జూశ్రీశ్రీ జుఎవం శీఅ దీఖఅస్త్రశ్రీఖఎవంష్ట్ర ఎఱఅఎబం" అని రాసి ఉన్న భారీ ఫ్లెక్సీలతో శాంతియుతంగా కానీ, అత్యంత శక్తివంతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.



అంబేద్కర్ చౌరస్తాలో నిరసన సెగలు

ర్యాలీ కవ్వాల్ పాయింట్ వద్ద ఉన్న అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోగానే ఉద్రిక్తత, ఆవేదన మిళితమైన వాతావరణం నెలకొంది. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా దుశ్శక్తుల దిష్టిబొమ్మను దహనం చేశారు. మండుతున్న దిష్టిబొమ్మ సాక్షిగా హిందూ సమాజంపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు మరియు నాయకుల గళం:

ఈ సందర్భంగా నిరసనకారులు పలు కీలక అంశాలను లేవనెత్తారు: అంతర్జాతీయ జోక్యం: బంగ్లాదేశ్‌లో హిందువుల ప్రాణాలకు, ఆస్తులకు భద్రత లేదని, ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం



చేసుకోవాలని కోరారు. న్యాయం కోసం పోరాటం: అక్కడ ప్రాణాలు కోల్పోయిన మరియు హింసకు గురైన బాధితులకు తక్షణమే న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఐక్యత చాటాలి: దేశ సరిహద్దులు దాటి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు.

ముగింపు:బస్టాండ్ నుండి రాముల వారి గుడి వరకు సాగిన ఈ ప్రదర్శన కేవలం ఒక ర్యాలీ మాత్రమే కాదని, అది అణిచివేతకు గురవుతున్న సోదర హిందువులకు అండగా నిలిచే ఒక భరోసా అని జన్నారం వాసులు చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు, హిందూ వాహిని కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– ఎస్సై శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 30:(తెలంగాణ పత్రిక)

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలే తప్ప విషాదాన్ని మిగిలిచేలా చేసుకోవద్దని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు, ఎవరైనా తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీంతో కేసుల్లో ఇరుక్కున్న యువత భవిష్యత్తు నాశనమయ్యే అవకాశం ఉందాని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ కు పాల్పడ వద్దని ఆయన సూచించారు. మద్యం మత్తులో ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, దీంతో కుటుంబం వీధిన పడాల్సి వస్తుందని ఆయన సూచించారు. అలాగే తాగి పోట్లాటలకు దిగొద్దన్నారు, ఎవరైనా మద్యం సేవిస్తే డ్రైవింగ్ కు డ్రైవర్ వినియోగించుకోవాలని సూచించారు. డిసెంబర్ 31 తో పాటు జనవరి ఒకటిని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.



## రియల్ ఎస్టేట్ పట్టణ నిర్మాణంలో ఒక భాగం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



జగిత్యాల టౌన్, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాసంజయ్‌కుమార్ ఆవిష్కరించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ పట్టణ నిర్మాణంలో ఒక బాగమని ప్రజల పక్షాన భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్మాణం చేపట్టే విధంగా సహకరించాలని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడువాల లక్ష్మణ్ నాయకులు దుమాల రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎం డి జమాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుమాల తిరుపతి కోశాధికారి చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి కొంక సత్యం డైరెక్టర్లు సలాం, చిట్యాల గంగజాం, జూపల్లి ప్రతాప్, మోయిద్ ,గుర్రం చందన్ కుమార్,బొల్లంపల్లి సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ మహేష్, కండ్లపల్లి సర్పంచ్ బాలే గంగారాం, మాజీ సర్పంచ్ చందా శేఖర్, వంజరిపల్లి సర్పంచ్ గంగామల్లయ్య ,తధితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన అష్టా సర్పంచ్



ముధోల్: 30 డిసెంబర్ (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ పట్టణంలోని సెక్రటేరియట్ కార్యాలయంలో ముధోల్ మండలంలోని అష్టా సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. దీంతో మంత్రి మాట్లాడుతూ.. సర్పంచ్ లు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు గైని సాయిమోహన్ ఉన్నారు.

## తమ్ముడిని హత్య చేసిన అన్న...



పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 30:(తెలంగాణ పత్రిక)

భూమి రిజిస్ట్రేషన్ విషయంలో ఒకరు హత్యకు గురైన ఘటన మండల పరిధి బాచారం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన చాకలి దశరథ్(36) కొన్నేళ్ల క్రితం తన అన్న ఆశయ్య వద్ద 7గుంటల భూమిని కొన్నాడు. ఆ భూమిని తన పేరు మీదికి చేయాలని దశరథ్ కోరుతున్నప్పటికీ ఆశయ్య జాప్యం చేస్తూ అదనంగా డబ్బు కావాలని డిమాండ్ చేస్తున్నాడు. ఈ విషయంలో పంచాయతీ జరిగిన నచ్చజెపిన ఆశయ్య భూమి రిజిస్ట్రేషన్ చేయలేదు. ఇదే విషయంలో మళ్లీ సోమవారం రాత్రి దశరథ్ ఆశయ్యకు ఫోన్ చేసి భూమి తన పేరు మీదికి రిజిస్ట్రేషన్ చేయాలని అనడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి తమ్ముడిపై కోపం పెంచుకున్న ఆశయ్య కత్తితో గ్రామ చౌరస్తా వద్ద దశరథ్ ను కత్తితో పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అడ్డుకోబోయిన దశరథ్ కుమారుడు సంగమేశ్వర్ కు సైతం గాయాలు కాగా గ్రామస్థులు గమనించి తీవ్ర గాయాలతో ఉన్న దశరథ్ ను, అతని కుమారుడు సంగమేశ్వర్‌ను మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి దశరథ్ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# వైకుంఠ ఉత్తర ద్వార దివ్య దర్శనం



చందూరు డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

చండూర్ శ్రీ వెంకటేశ్వర , శ్రీ సీతారామచంద్ర, ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారు ఉత్తర ద్వారం గుండ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు ఏకాదశి విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం స్వామివారిని భక్తులు నీరాజనాలు అర్పించారు. దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉభయ దేవాలయ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.ద

# సర్పంచ్ నైనాకంటి మమత ప్రభాకర్ రెడ్డి అద్వర్యం లో పౌర హక్కుల దినోత్సవం..

-పాల్గొన్న తహసీల్దార్ జాలి సునీత రెడ్డి..




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా (తెలంగాణ పత్రిక)డిసెంబర్, 30

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామం లో ఎస్సీ కాలనీలో సర్పంచ్ అద్వర్యం లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన తహసిల్దార్ జాలి సునీత, ఎంపీడీవో ఎంపీవో ఏఎస్సై. వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాజంలో సమాన హక్కులు కల్పించిందని, ఎవరి హక్కులకు భంగం కలిగించిన చట్టపరమైన టువంటి చర్యలు తీసుకుంటామని, కుల మత వర్ణ భేదాలను నిర్మూలించాలని, అన్ని వర్గాల వారు సమానంగా ఉండాలని, కల్పించిన హక్కులను కాపాడుకోవాలని, హక్కులపై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, చట్టాలు అందరికీ సమానం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, సమాజంలో శాంతి సామరస్యాన్ని పెంపొందించాలని,సామాజిక వివక్ష అంటరానితనం నిర్మూలించాలని, అన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీలను అగౌరపరచడం పౌర హక్కులను వినియోగించుకోకుండా చేయడం బహిరంగ ప్రదేశాలలో పబ్లిక్ రోడ్లను వినియోగించుకోనీయకపోవడం గాని, మంచినీటి హక్కులను హరించడం మీరు తక్కువ వారు అని కనుచూపుతో బెదిరించడం ఇలాంటి చర్యలు ఎవరైనా చేపడితే వారిపై కఠినమైన చట్టపరమైన శిక్షలు విధించబడతాయి ఎస్సీ ఎస్టీ ఆక్ట్ ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి 7 సంవత్సరాల వరకు శిక్ష విధించబడుతుంది అలాగే జరిమానా కూడా విధించబడుతుంది. కావున మండలంలోని సమాజంలోని ప్రజలంతా కలిసిమెలిసి సోదరా భావంతో ఎవరి హక్కులను వారు వినియోగించుకోవాలని ఒకరి హక్కును ఇంకొకరు భంగం చేసే విధంగా ఉండకూడదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నైనకంటి మమత ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ మాదం చైతన్య వార్డు సభ్యులు కట్కూరి ఐలయ్య మాట్లాడుతూ. గత 60 సంవత్సరాల నుండి పిడిసిల్ల గ్రామంలో అసైన్మెంట్ భూమి 95 ఎకరాల భూమి ఉందని అట్టి భూమిలో నూతనంగా కొత్త పట్టా పాస్ బుక్ పుస్తకాలు ఇచ్చి నాటి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు కానీ నాటి నుండి హద్దులు కేటాయించలేదన్నారు. మిగులు భూమి భూమిలేని నిరుపేదలకు చదివిచ్చేసి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శోభ వంగ విజయ విద్యుత్ శాఖ అధికారులు లైన్మెన్ సంతోష్ గ్రామ కార్యదర్శి మాలతి, యువశక్తి యువజన సంఘం గ్రామ అధ్యక్షులు కట్ల కుమారస్వామి ఉపాధ్యక్షులు సరిగొమ్ముల రాజు మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్ల నిర్మల జంపయ్య సంఘం సభ్యులు రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది, ఎస్సీ కాలనీ నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల ప్రతిభకు మెరుగు

- జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి,

సిద్దిపేట ప్రతినిధి, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

ప్రతిభా పరీక్షలు విద్యార్థులలో పరీక్షల పట్ల భయాన్ని తొలగించి పోటీ పరీక్షల పట్ల అవగాహనను పెంచుతాయని సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఇబ్రహీంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి, నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి, టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు వంటేరు సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరచూ ప్రతిభా పరీక్షలను రాయాలని చెప్పారు. దీనివల్ల తమ ప్రతిభను మెరుగు పరుచుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు గణిత పరీక్షలను రాసేటప్పుడు సమస్యలను సాధించే క్రమంలో వేగంతో పాటు ఖచ్చితత్వాన్ని పాటించాలని చెప్పారు. యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ




గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని చెప్పారు. గణితశాస్త్రం కేవలం పరీక్షల్లో మార్కులు తెచ్చే ఒక విషయం మాత్రమే కాదన్నారు. జీవితాన్ని సరైన దిశలో నడిపించి ఆలోచనా శక్తిని పెంపొందించేది గణిత శాస్త్రమన్నారు. ప్రపంచానికి గణితం గొప్పతనాన్ని పరిచయం చేసిన మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ అని చెప్పారు. ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, అటువంటి ప్రతిభను వెలికితీసేందుకు తెలంగాణ గణిత ఫోరం నిర్వహిస్తున్న ఇలాంటి పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని అభినందించారు. విద్యార్థులు పోటీ భావనతో కాకుండా జ్ఞానం సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో చేసే పొరపాట్లను సరిదిద్దుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులు తమ అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు వంటేరు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ విజ్ఞానాన్ని మెరుగు పరచుకుంటేనే రాణిస్తారని చెప్పారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. టీఎంఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు పి.అశోక్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు వి.అజయ్, టీఎంఎఫ్ సిద్ధిపేట జిల్లా కోశాధికారి వేంకటేశ్వర్, సెక్టోరియల్ అధికారి రామస్వామి,మండల విద్యాధికారులు పి.తిరుపతి, కె.రాజిరెడ్డి, మహతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తెచ్చిన కొత్త నాలుగు లేబర్ కోడ్లును రద్దు చేయాలి : జూలకంటి రంగారెడ్డి

-బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 30:(తెలంగాణ పత్రిక):-

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నూతన కార్యవర్గానికి పూలమాల లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కాలరాసేందుకు కేంద్రం కుట్ర చేసిందన్నారు. కార్మికుల సంక్షేమం ఈ చట్టాలతో తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. సంఘం పెట్టకుండా నిబంధనలు పెడుతున్నారని, 8 గంటల



పని విధానాన్ని బదులు 12 గంటల పని విధానం తెచ్చారని దీనివలన కార్మికుల చేత వెట్టి చాకిరీ చేస్తున్నారన్నారు. కార్మికుల చట్టాలు నిర్వర్యం అయ్యాయని చెప్పారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన, కొత్త చట్టాలను రద్దు చేసేంత వరకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు సీఐటీయూ లో ఉంటే వారికి పని, జీవిత భద్రత కలుగుతుందని చెప్పారు. ఆపదలో ఉన్న వారికి సంఘం అండగా నిలుస్తుందన్నారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేస్తున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మికుల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. నూతన కార్యవర్గం కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు బి ఎం నాయుడు, మంద రాజు, నూతన అధ్యక్షులు ఎస్ కే పాషా, ఉపాధ్యక్షులు ఎస్పీ నాయుడు, గోవర్ధన్ రెడ్డి, బుజ్జిబాబు, రాంబాబు, కోటేశ్వర రావు, ప్రసాద్, రెడ్యా నాయక్, శ్రవణ్, సైదులు, యాదగిరి, బాబు, గౌస్, నరేష్ పాల్గొన్నారు.

# వాగుల్లో ఇసుకపై దళారుల ఆధిపత్యం

-ఏ గ్రామంలో ఉన్న వాగులో ఇసుక వారి సొంతమేనా?

-భారీ యంత్రాలతో ఇసుకను తోడుస్తున్న వైనం!

-అధికార యంత్రం నిద్ర వ్యవస్థ దళారుల ఆధిపత్యం?

-మచ్చుకైనా జాడలేని మైనింగ్ శాఖ

అశ్వారావుపేట ఆర్ సి డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని అనంతారం, గుమ్మడవల్లి, ఖమ్మంపాడు, గాండ్రాల. వంటి ఏజెన్సీ గ్రామాల్లో పకృతి సహజంగా దొరికే ఇసుక ను కొందరు దళారు వ్యవస్థ భారీ స్థాయిలో వాహనాల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామంలోని కొందరు అధికార పార్టీ నాయకుల ఆధిపత్యంతో వాగుల్లో జెసిపిల ద్వారా ఇసుకను తరలించి సొమ్ము చేసుకోవడం మండలంలో సంచలన సృష్టిస్తుంది. పట్టణంలోని అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఇటువంటి కార్యక్రమాల కొనసాగుతున్నాయని భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది. నిత్యం మూడు పూలు ఆరు కాయలు లాగా సాగే ఈ వ్యాపారంలో సుమారు







15 నుండి 25 ట్రాక్టర్ల మేరకు నిత్యం రవాణా జరుగుతుందని అంతేకాకుండా మండలంలో పలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు పేరుతో వాగుల్లో ఇసుకను ఖాళీ చేస్తున్నారని ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ దళారులు కోట్లు కూడబెట్టుకుంటున్నారని విమర్శలు లేకపోలేదు. నియంత్రించాల్సిన శాఖలు సైతం జిల్లాలో కనుమరుగవటంతో వీరు ఆధిపత్యానికి గాని రవాణాకి హద్దు అదుపు లేకుండా పోతుందని దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ కాంగ్రెస్ అని గిరిజనులు భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు. సామాన్యుడు వాగుల్లో ఇసుక తీసుకోవాలంటే రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ ఫారెస్ట్ వంటి ప్రభుత్వ సెక్టార్ల అధికార యంత్రాంగం అనేక ఆంక్షలు పెడతారే తప్ప ఇసుక దందా నాయకులకు మాత్రం రాజా మార్గాలు తెలిసే ఉంటాయని భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు. భద్రాద్రి జిల్లాలోని మైనింగ్ శాఖను తెలంగాణ ప్రభుత్వం ఎత్తేసిందని సంబంధిత అధికార యంత్రాంగం కూడా లేకపోవడమే దీనికి నిదర్శనమని విమర్శలు లేకపోలేదు ఏది ఏమైనా వాగుల్లో భారీ యంత్రాలతో ఇసుక దందాన వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు లేకపోవడం ప్రజలు చేసుకున్న పాపమేనని అంతేకాకుండా కనీసం డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులు ద్వారా అక్రమ రవాణా జరుపుతున్న పోలీస్ శాఖ సైతం పట్టించుకోవడంలేదని భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అక్రమాలపై నిగా పెడితే వాగుల్లో ఇసుక నిల్వలు పెరిగితాయని ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

# శాంతియుతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

చండూర్ ఎస్సై వెంకన్న

చండూర్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

చండూరు డిసెంబర్ 31 రాత్రిన ప్రజలు పోలీసులదఆంక్షలు పాటించాలని చండూర్ ఎస్సై వెంకన్న అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు సూచించిన నిబంధనలను పాటించా లన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మ ద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. పోలీసుల నిబంధనలు ఉల్లంఘించరాదని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. స్నేహపూర్వక వాతావరణం లో సన్నిహితుల తో, కుటుంబ సభ్యుల తో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు.



# వాసవి క్లబ్ అశ్వారావుపేట 2026 కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

-అధ్యక్షునిగా సమయమంతుల మోహన గంగాధర్ రావు

అశ్వారావుపేట ఆర్ సి, డిసెంబర్ 30, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట పట్టణంలోని వాసవి క్లబ్ అశ్వారావుపేట మరియు వాసవి క్లబ్ కె సి జి ఎఫ్ అశ్వారావుపేట 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా సమయమంతుల మోహన గంగాధర్ రావు ప్రధాన కార్యదర్శిగా ఉప్పల పవన్ కోశాధికారిగా రావి క్రింది కుమార్ రాజా గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అశ్వారావుపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ సెంటర్ నేషనల్ 2026 ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, మల్టిపుల్ వి.ఎన్ సిల్వర్ స్టార్, కె



సి జి ఎఫ్ పోలిశెట్టి శివకుమార్ హాజరై, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే జిల్లా గవర్నర్ చారుగుళ్ళ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జోన్ చైర్పర్సన్‌గా జల్లిపల్లి దేవరాజు తోనూ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం 2025 వాసవి క్లబ్ అశ్వారావుపేట అధ్యక్షులు సత్యవరపు బాలగంగాధర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్పర్సన్ 2025 బోగవల్లి రాంబాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు కంచర్ల రామారావు, సీమకుర్తి సుబ్బారావు, కొనిజర్ల ఉమామహేశ్వర రావు తో పాటు పలువురు వాసవి క్లబ్ సభ్యులు, ఆహ్వానితులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వాసవి క్లబ్ సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో విద్య, ఆరోగ్యం, ఆధ్యాత్మికత, సేవాభావాన్ని మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం నాయకత్వంలో వాసవి క్లబ్ అశ్వారావుపేట మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. చివరగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సమయమంతుల మోహన గంగాధర్ రావు మాట్లాడుతూ, సభ్యులందరి సహకారంతో వాసవి క్లబ్ గౌరవాన్ని మరింత పెంచుతూ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# ధర్మనగర్ గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్న సర్పంచ్ కుంజరవి

-అంగన్వాడి కేంద్రం పరిస్థితిపై ప్రత్యేక దృష్టి

అశ్వారావుపేట ఆర్ సి, డిసెంబర్ 30, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మనగర్ గ్రామంలో సర్పంచ్ కుంజరవి గారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం దయనీయ స్థితిపై గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. భవనం పరిస్థితి, పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాల లోపం, వసతుల కొరత వంటి అంశాలను ప్రజలు వివరించారు. ఈ సమస్యలపై స్పందించిన సర్పంచ్ కుంజరవి , అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన సమస్యలను పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అలాగే నియోజకవర్గ



ఎమ్మెల్యే తో కూడా చర్చించి వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామంలోని చిన్నారులకు మెరుగైన విద్యా, పోషణ వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, వార్డు మెంబర్ సున్నం దావిదు, సోడే మదు తదితరులు పాల్గొని, గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజా



సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు కలిసి ముందుకు సాగాలని వారు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను ప్రత్యక్షంగా విని స్పందించిన సర్పంచ్ కుంజరవి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అంగన్వాడి కేంద్ర సమస్యతో పాటు ఇతర మౌలిక వసతుల సమస్యలు కూడా త్వరగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలకు బల్లల పంపిణీ చేసిన నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక డిసెంబరు 30

నవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విదర్థిని, విద్యార్థుల సౌకర్యర్థం డెస్క్ (బల్లలు) లను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ & జడ్పీ సీఈఓ, భద్రాద్రి కొత్తగూడెం బి. నాగాలక్ష్మి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముఖ్య అతిధి డిస్ట్రిక్ట్ ఎద్యుకేషనల్ ఆఫీసర్ బి నాగాలక్ష్మి మాట్లాడుతూ, వివిధ ప్రభుత్వ పాఠశాలకు నవ అధించిన సహకారల గురించి ప్రస్థావిస్తూ, కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు ప్రయోగ పరికరాలు అందించారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యయులను నియమించారు. అలాగే విద్యరులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేశారు. 39 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్రూమ్స్



హ్యాండ్వాష్ ఫెసిలిటీస్ కూడా ఇవ్వడం జరిగింది. ఇలా నవ విద్యార్థుల కోసం ఎన్నో మంచి కార్యక్రమలను చేపట్టడం చాలా గొప్ప విషయం అని అభినధించారు. అనంతరం నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి.ఎస్. ఆర్, ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల



గురించి వివరిస్తూ ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వ పాటలకు 4500 ల బల్లలను అందించడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్. ఇ. ఓ శ్రీరామ్మూర్తి, నవ భారత్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. వి. కే.ప్రసాద్, నవ భారత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. జ్యోతి, , రాజేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో వికలాంగుల సమస్యలపై ప్రత్యేక చర్చ చేపట్టాలి

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి

చిలుకూరు డిసెంబర్ 30: ( తెలంగాణ పత్రిక )

ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రెండు మూడు రోజులపాటు తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక చర్చ చేపట్టాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు.మంగళవారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తి కావస్తున్న నాడు రాష్ట్ర సాధన ఉద్యమంలో వైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా రాష్ట్ర సాధన ఉద్యమంలో పాలుపంచుకున్న వికలాంగుల సామాజిక వర్గం సమస్యలు ఏనాడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చర్చకు రాకపోవడం దురదృష్టకరమని,తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 కు



పెంచుతామని,ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని ,రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యంగా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని తన రెండేళ్ల పరిపాలనలో నెరవేర్చకుండా వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తుంటే ప్రశ్నించవలసిన ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్,బిజెపి,యంఐయం , సిపిఐ పార్టీలు అసెంబ్లీలో మౌన పాత్రను వహిస్తూ వికలాంగుల సమస్యలే తమ పార్టీలకు పట్టవు అన్నట్లు వ్యవహరిస్తుండటం తమ వికలాంగుల సమాజాన్ని ఎంతో వేదనకు గురి చేస్తున్నందున అసెంబ్లీలో స్పీకర్ స్థానంలో ఉన్న మీరైనా చొరవ చూపి అసెంబ్లీలో రెండు మూడు రోజులపాటు వికలాంగుల సమస్యలపై ప్రత్యేక చర్చ చేపట్టి రాష్ట్రంలో వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,సంఘం సూర్యాపేట జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజిరాల సుధాకర్,సంఘం జిల్లా నాయకుడు జిల్లేపల్లి శివకృష్ణ,సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్,స్పెషల్ బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్,సంఘం సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్,సంఘం నేతలు గడ్డి కోపుల బక్కయ్య,పులిగిల్ల ఉపేందర్,బోరవెల్లి మేఘనాథ్,కావలి స్వామి,పిప్పర అశోక్,తలారి వెంకటేష్,కుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకి అన్నదానం, ఫుట్ పాత్ లపై చలిలో నిద్రిస్తున్న అభాగ్యులకి బ్లాంకెట్ల పంపిణీ..

-రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శేరిలింగంపల్లి అమ్మ అను ఫౌండేషన్..



రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి,డిసెంబర్ 30 ( తెలంగాణ పత్రిక )

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని యువత ముందుకు వచ్చి అమ్మ అను ఫౌండేషన్ (ఏ ఏ ఎఫ్ ) అనే ఫౌండేషన్ పెట్టి కొన్ని వందలాది పిల్లలలకి సమయం కీ అన్నం దొరకని వాళ్లకి ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ద్వారా ముందుకొొచ్చి వాళ్లకు తోచి నంత సహాయం చేస్తున్నారు. దాదాపుగా రెండు ఏళ్ల నుండి 219 వారాలు అన్నదాన కార్యక్రమం లను విజయవంతంగా నిర్వహించారు . అమ్మ అను ఫౌండేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫుట్ పాత్ మీద పడుకునే వాళ్లకి బ్లాంకెట్స్, ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అమ్మ అను ఫౌండేషన్ యువత చేస్తున్న కార్యక్రమంలను స్పూర్తి గా తీసుకొని యువత ముందుకొొచ్చి సామాజిక బాధ్యత గా అవసరత ఉన్న నిస్సహాయ స్థితిలో ఉన్న వాళ్లకు తోచిన విధంగా సాయం చేసి, అన్నదానం మహాదానం లాంటి సేవలు అందించాలని వారు తెలిపారు..

# నర్మాలలో యువకుడి అదృశ్యం

-మ్యాన్ మిస్సింగ్ కేసుగా నమోదు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామానికి చెందిన మిద్దె ఆంజనేయులు తండ్రి నరసయ్య 38 సంవత్సరాలు కులం ఎస్సీ (మాదిగ ) తండ్రి తనను వ్యవసాయ పనులకు సరిగా రావడం లేదు ఈ పొలం పనులు ఎవరు చూసుకుంటారని మందలించగా ఇంటి నుండి ఆంజనేయులు 27 12 2025 రోజున ఉదయం 8 గంటలకు బయలుదేరి ఎటో వెళ్లిపోయాడని చుట్టుపక్కల తెలిసిన బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించలేదనీ అని అతని భార్య మిద్దె ఉమా భర్త ఆంజనేయులు వయస్సు 32 ఫిర్యాదు ఇవ్వగా మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పి.అనిల్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# నూతన పాలకవర్గానికి అభినందనలు

కాచికల్ అభివృద్ధికి కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

కాచికల్ గ్రామపంచాయతీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఇట్టే లీలా దేవేందర్ రెడ్డీ, ఉపసర్పంచ్ తాతరబోయిన కుమారస్వామి, వార్డు సభ్యులు ఇడపాక ముత్తయ్య, గట్టు ఉపేందర్ లను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్ శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తూ కాచికల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, పరిశుభ్రత, తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించే దిశగా పాలకవర్గం పనిచేయాలని అన్నారు. రాబోయే ఐదేళ్లలో కాచికల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## చామనపల్లిలో పులి సంచారం పై కేంద్ర మంత్రి ఆరా

– పులి సంచారం నిజమేనని చెప్పిన డీఎఫ్ఓ
– ప్రజలు ధైర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరిన బండి సంజయ్

కరీంనగర్ టౌన్, డిసెంబర్30(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ మండలంలోని చామనపల్లి పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి(టైగర్) సంచరిస్తున్నట్లు జాడలు కన్పించడంతో ఆ ప్రాంత ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ డీఎఫ్ఓ బాలామణికి ఈరోజు సాయంత్రం ఫోన్ చేశారు. పులి సంచారంపై ఆరా తీశారు. గత మూడు రోజులుగా టైగర్ వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని ఈ సందర్భంగా బాలామణి తెలిపారు. ఈరోజు చామనపల్లిలో పులి సంచరించినట్లు ఆనవాళ్లు కన్పించాయని చెప్పారు. స్థానిక పోలీసులు, అధికారుల సహకారంతో స్థానిక ప్రజలెవరూ ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దారితప్పి పులి జన సంచారంలోకి వచ్చిందని, జన్నారం కవ్వల్ ఫారెస్టుకు తిరిగి వెళ్లేదాకా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పులిని అడవిలో సేఫ్ గా వెళ్లేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.

## హరిపురం సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల/డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక)

ఓదెల మండలలో హరిపురం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ లిరెడ్డి నిలిదాసరి నివాసంలో కలిసినారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముప్పు రాకేష్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యుల దాసరి మహేందర్, అనిత ఓదెల,పద్మ కైలేషన్, రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఇసుక అనుమతులు నిలిపివేయాలి



దేవరుప్పుల డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

మండలంలోని చిన్నమదూరు, రాంబోజి గూడెం గ్రామాల పరిధి వాగులలో ఇసుక అనుమతులు ఇవ్వవద్దని ఆయా గ్రామాల సర్పంచులు ఆయుధం జోగేశ్వర్, పరిధుల ధనలక్ష్మి భాస్కర్ తహసిల్దార్ అహ్మద్ కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండలం చిన్నమాడుర్ వాగు నుండి అనుమతుల పేరుతో తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని వారు కాళీ ట్రాక్టర్లను పంపించారు. ఈ సందర్భంగా చిన్నమదూరు సర్పంచ్ మైదం జోగేశ్వర్, రాంబోజీ గూడెం సర్పంచ్ పరిధుల ధనలక్ష్మి భాస్కర్,రెండు గ్రామల ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ చిన్నమాడుర్, రాంబో జి గూడెం వాగుల నుంచి ఎట్టి పరిస్థితిలో ఇసుక అనుమతి ఇవ్వద్దని దేవరుప్పుల తహసీల్దార్ ను కోరారు. ఇసుకను తరలించడం వల్ల రైతుల బోర్లు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతారన్నారు. వాగులో చేసి బోర్లు వేసుకొని రైతులు వారి పంటను సాగు చేస్తున్నారన్నారు. ఇసుకను చూడటం వల్ల అట్టి బోర్లు వట్టిపోయి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. చేతి బోర్ల ఆధారంతో రెండు పంటలు రైతులు సాగు చేస్తారన్నారు. ఇసుక తోడడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని రైతుల పంట సాగును దృష్టిలో పెట్టుకుని ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. వ్యవసాయానికి సాగు నీరు, తాగునీటికి ఇబ్బంది కలుగుతుందని పంటలు చేతికొచ్చే సమయంలో పంటలు ఎండిపోయి పొలాలు బీడు భూములుగా మారుతాయన్నారు.

# ధర్మపురం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

– మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి
– ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించటం ఎంతో ఆనందం గా ఉంది.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్30:(తెలంగాణ పత్రిక):–

మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలో క్రీ. శే, శ్రీమతి కొండేటి ముత్తమ్మ జ్ఞాపకార్థం మదర్ తెరిసా ఎద్యుకేషన్ సోసైటీ, దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య అధ్యక్షతన మంగళవారం రోజు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభికులు కుందూరి రఘువీర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్నం కైలాస్ నేత, ఎస్పీ శరత్ చంద్ర పవర్ పాల్గొని మెగా



హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. అనంతరం ఆ యొక్క ఉచిత వైద్య శిబిరంలో 350 మంది వరకు గ్రామ ప్రజలు హాజరై వారి యొక్క ఆరోగ్యాన్ని చూపించుకోవడం జరిగింది. వారికి కంటి పరీక్షలు, బీపీ, షుగర్, తనిఖీలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత



వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ కుందూరి రఘువీర్ రెడ్డి అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్స్ హాస్పిటల్ స్టాఫ్ నర్సింగ్ స్టూడెంట్స్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లను తొలగించాలి

– యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం.

హుజురాబాద్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో, జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి కి, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కి బోగస్ ఓట్లను తొలగించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూ... జమ్మికుంట మున్సిపాలిటీలోని వార్డులలో మున్సిపాలిటీకి సంబంధం లేని వ్యక్తులను కొందరు నాయకులు పనికట్టుకుని మరి ఆయా వార్డులలో ఇంటి నెంబర్లు వేసి దొంగ ఓట్లను అక్రమంగా నమోదు చేస్తున్నారన్నారు. అలాంటి



అక్రమ ఓట్లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తక్షణమే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా ఉన్న ఓట్లను వెంటనే తొలగించి,ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఈ దొంగ ఓట్ల (ఓట్ చోరీ) విషయంలో అధికారులు చర్యలు తీసుకొని, దొంగ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను శుద్ధి చేయాలని తెలిపారు. అదే విధంగా, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలంతా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, ప్రశాంత్ సన్నీ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, వార్డు సభ్యులు తాళ్లపెల్లి అంజి, అజ్జు నాయకులు జావిద్, పాతకాల ప్రవీణ్, యేబుషి అజయ్, ఇటుకల గణేష్, సూర్యతేజ రెడ్డి, సాయి తేజ, భగవాన్, అస్సాన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జగదాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

– వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 30.

కోటాగిరి మండలంలోని దేవుని గుట్ట తాండ సేవాలాల్ జగదాంబ దేవి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మెగావత్ రవీందర్ నాయక్ ప్రత్యేక పూజలు చేసి పండ్లు పలహారలను పంపిణీ చేసి బోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ



కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులకు తాండవాసులకు వైకుంఠ ఏకాదశి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మూడ్ ఫకిరా నాయక్ వడిత్య పకిరా మెగాన్ సింగ్ మహారాజుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయక్ హేమ్లా నాయక్ కారోబారి దేవులా నాయక్ మాజీ సర్పంచ్ పుండాలిక్ నాయక్ ఆలయ కమిటీ చైర్మన్ కోలా సీతారాం నాయక్ సెక్రెటరీ తుకారాం నాయక్ తారా సింగ్ నాయక్ ఏఐబిఎస్ఎస్ మండల అధ్యక్షులు కోలా పకీర నాయక్ తావుర్య నాయక్ విట్టల్ నాయక్ ఆలయ కమిటీ మెంబర్ కిషన్ లాల్ సింగ్ మహారాజు రూప్సింగ్ దన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పై సదస్సు

కరీంనగర్ టౌన్,డిసెంబర్30(తెలంగాణ పత్రిక)

సామాజిక న్యాయం కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పోరాటం చేస్తుందని కాశిపాక అజయ్, అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు రాజ్యాంగంలో ఉన్న హక్కులు కల్పించినప్పుడే సామాజిక న్యాయం వస్తుందని అది ఇప్పుడు సాధ్యం అవడం లేదని అన్నారు. రాష్ట్రంలో బిజెపి. టిఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీలు వారి ఉనికి కోసమే రాజకీయం చేస్తున్నాయి కానీ ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని మండిపడ్డారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజల



కోసం పని చేస్తుందని. సామాజిక న్యాయం కోసం పని చేస్తుందని అన్నారు ప్రజలకు రాష్ట్రంలో కేంద్రంలో ఎలాంటి సామాజిక భద్రత లేదని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి ఇన్ని రోజుల అయినా కూడా నిరుపేదలకు ఎలాంటి సామాజిక న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం కావాలంటే ఆర్ పి.ఐ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్, మంచిర్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు జగదంబుల లలిత,తడిగొప్పుల వినోద్ కుమార్, సిహెచ్ లలిత,సట్ల రాజేశ్వరి, రేష్మి,సల్మాన్ సుల్తాన్ సైనధ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

గుండాల/తెలంగాణ పత్రిక ప్రతినిధి: (యాదాద్రి )

గుండాల మండల పరిధిలోని స్థానిక మోడల్ స్కూల్లో షూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదవడం కాదు ఇష్టపడి చదివితేనే ఏ లక్ష్యాన్నైనా సాధించగలుగుతామని అన్నారు,భవిష్యత్తులో మీరు ఎలాంటి పై చదువులు చదవాలన్న తను ఆర్థిక సహాయం చేయడానికి ముందుంటానని ఇప్పటికే చాలామంది విద్యార్థిని విద్యార్థులకు పై చదువుల కొరకు ఆర్థిక సాయం అందిస్తున్నానని భవిష్యత్తు తరంలోనైనా ఈ వ్యవస్థలో మార్పిడి తీసుకురావడం కొరకు విద్యార్థులుగా పౌరులుగా మీపై బాధ్యత ఉందని,నా లక్ష్యం విద్యా వైద్యం పూర్తిగా ఉచితంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని,ఓటు హక్కు అనే పవిత్రమైన ఆయుధం ద్వారానే సమాజంలో ఎలాంటి లక్ష్యాలను అయినా సాధించవచ్చు అని,ఓటును ఎప్పుడైతే అమ్ముకుంటామో దాని ద్వారా మన భవిష్యత్తు అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉందని మీ తల్లిదండ్రులకు విద్యార్థులుగా




గుర్తు చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాము,సుదగాని హరిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.